నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం 16 సెప్టెంబర్ 2025


శ్రీ కాణిపాక వినాయకస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు
27.08.2025 నుండి 16.09.2025


కాణిపాకం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా
email : kanipakam_eo@yahoo.com
www.srikanipakadevasthanam.org
విచారణ కొరకు : 08573 - 281540, 281747
తేది: 16-09-2025 మంగళవారం
తెప్పోత్సవ ఆహ్వానం
ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొనవలెను.
పరోక్ష సేవలు aptemples.ap.gov.in ద్వారా
Kanipakam Official యూట్యూబ్ ఛానల్ ద్వారా వీక్షించవచ్చు.
విరాళములు డ్రాఫులు, చెక్కులు లేదా నగదు ద్వారా గానీ
కార్యనిర్వహణాధికారి, స్వయంభు శ్రీ వరసిద్ధి
వినాయక స్వామి వారి దేవస్థానము.
కాణిపాకం వారి పేరు మీద పంపవలయును.
డా॥ కలికిరి మురళీ మోహన్
పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే
కె.పెంచల కిషోర్
కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కలెక్టర్

సూర్య 19వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు..
18 వసంతాలు పూర్తి 19వ వసంతంలోకి అడుగుపెట్టి
వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి,
పాత్రికేయ మిత్రులకు,
మరియు సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు...
మీ..
తహసిల్దార్, మండల వీఆర్వోలు,
మరియు
కార్యాలయ సిబ్బంది, పాకాల మండలం, తిరుపతి జిల్లా.





5 లో
మహిళా సాధికారతను సంక్షేమ అంశంగా కాకుండా

## జాతీయ అభివృద్ధిగా చూడాలి

## శ్రీవారిని దర్శించుకున్న మారిషస్ ప్రధాని

8 లో







"కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల జబ్బులతో బాధపడుతూ వస్తున్న వృద్ధులకు, దివ్యాంగులకు అగచాట్లు తప్పడం లేదు. ఇక్కడ వృద్ధులు, వికలాంగుల కోసం వీల్ చైర్లు ఉన్నా వాటిని వృద్ధులు వినియోగించుకునే పరిస్థితి లేదు. ఆసుపత్రి సిబ్బంది వీటిని నీళ్ల క్యాన్లు తరలించేందుకు వినియోగిస్తున్నారు అంటే ఆశ్చర్యం లేదు సుమా.."

# వీల్ చైర్లు.. ఉన్నట్టా.. లేనట్లా!?

## ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధులకు తప్పని అగచాట్లు.

**కుప్పం, మేజర్‌న్యూస్:**
కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో వయోవృద్ధుల అగచాట్లు వర్ణనాతీతంగా మారుతోంది. అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు ఎంతోమంది ప్రతినిత్యం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తుంటారు. అలాంటి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోట్ల రూపాయల వెచ్చించి, ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కుప్పం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి టాటా సంస్థతో కలిసి డిజిటల్ నెర్వ్ సెంటర్ ను పైలెట్ ప్రాజెక్టు కింద ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం కుప్పం ఆసుపత్రిని రాష్ట్రానికే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్ది ప్రజలకు సేవలు అందించాలన్న ఉద్దేశంతో ముందు కు వెళుతుంటే ఇక్కడి సిబ్బంది మాత్రం అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.



## మిగిలిపోయిన శెట్టిపల్లి ప్లాటుదారులకు

# న్యాయం చేస్తాం..ఆర్డిఓ



**తిరుపతి సిటీ, మేజర్ న్యూస్:** శెట్టిపల్లి భూముల్లో మిగిలిపోయిన ప్లాటుదారులకు జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి న్యాయం చేస్తా మని బాధితులను ఉద్దేశించి తిరు పతి ఆర్డిఓ హామీ ఇచ్చారు.ఈ మేరకు సోమవారం బాధితులు తిరుపతి ఆర్ డి వో ఆఫీస్ వద్ద తమకు కూడా కనీసం రెండు సెంట్లు ప్లాట్లు ఇచ్చి న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్ చర్చల సందర్భంగా శెట్టిపల్లికి సంబంధించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఆనాటి జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న గారు స్పష్టంగా హామీ ఇచ్చారు. డబల్ రిజిస్ట్రేషన్ జరిగి మోసపోయి ఉన్నప్పటికీ వారికి న్యాయం చేయడం తమ ధర్మం అని తెలిపారు.వీరు లక్షలాది రూపాయలు రిజిస్ట్రేషన్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించి ఉన్నారన్నారు.ప్రభుత్వం తరఫున పత్రికలో ఇచ్చిన నోటిఫికేషన్ లో వారు అనుభవంలో ఉన్నట్టు పేర్లను ప్రకటించి ఉన్నారు. ప్రభుత్వం ఈ ఆధారాలను పరిగణలోకి తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఆయన కోరారు.శెట్టిపల్లి ప్లాట్ల పోరాట కమిటీ అధ్యక్షులు ఏ.రాధాకృష్ణ మాట్లాడుతూ అందరికి న్యాయం జరిగితేనే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు.పి ఈ పోరాటానికి ప్రొసీడింగ్ వచ్చిన ప్లాటుదారులు రైతులు అండగా ఉంటామని తెలిపారు.అనంతరం ఆర్డీవోకి వినతి పత్రం సమర్పించారు.ఆర్డిఓ మాట్లాడుతూ గతంలోనే సిపిఎం నాయకులు ఈ సమస్యను తన దృష్టికి తీసుకు వచ్చినట్లు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చినబాబు,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో

# పారదర్శకంగా మెగా డీఎస్సీ

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం, మేజర్ న్యూస్:** యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నిర్వహించాం.పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించాం, ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతాం అని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డాం.యువత బాగు పడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించాడు, అవన్నీ తట్టుకుని “మెగా డీఎస్సీ” ప్రక్రియను పూర్తి చేసిన ఘనత లోకేష్ గారికి దక్కుతుంది.విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు... స్టూడెంట్ టీచర్ రేషియో కి సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగ ముఖచిత్రం మార్చగలిగేది అని నమ్మిన విద్యావంతుడు లోకేష్ నాయకత్వంలో యువత కల నిజమైంది అంటూ ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బడులకు నూతన వెలుగులు తెస్తున్న నారా లోకేష్ అని ఆయన అన్నారు.రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద పారదర్శక నియామక ప్రక్రియ మెగా డీఎస్సీ-2025లో 15,941 మంది అభ్యర్థులు ఎంపిక కాగా, వీరిలో 7,955 మంది (49.9%) మహిళలు, 7,986 మంది (50.1%) పురుషులు ఉన్నారు. మహిళలు దాదాపు 50% సాధించడం గర్వకారణం అన్నారు.

## జనసేనా పార్టీ ప్రధాన కార్యదర్శిని కలసిన వేణు గోపాల్ రెడ్డి





**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చదల్ల గ్రామంలో జరగనున్న శ్రీ సప్తమాతృక చౌడేశ్వరి దేవి దసరా బ్రహ్మోత్సవా లు ఈనెల 22 నుండి జరగనున్నాయి ఈ ఉత్సవాలకు జనసేనా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు ( ఎం ఎల్ సి) కొణిదెల నాగబాబు, జనసేనా పార్టీ క్రమ శిక్షణా కమిటీ ఛైర్మన్ ఏపీ టిట్కో ఛైర్మన్ అయినటువంటి వేములపాటి అజయ్ కుమార్‌ని పుంగనూరు నియోజకవర్గం జనసేన నాయకులు వేణు గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దసరా బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది.

## పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరిని కలిసిన డా.చంద్రప్ప



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి పట్టణంలో జరుగుతున్న జాతీయ మహిళా సాధికారత సదస్సు సందర్భంగా రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, వారి తనయుడు తరుణ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరికి శ్రీకాళహస్తి ప్రసిద్ధ కలంకారి వస్త్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. మహిళా సాధికారత అంశంపై జరుగుతున్న సదస్సులో ప్రాతినిధ్యం వహించడం పట్ల పురందేశ్వరి సంతోషం వ్యక్తం చేశారు. మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రగతి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు.

# వీల్ చైర్లు ఉన్నా.. లేనట్లే..!

మొదటిపేజీ తరువాయి



ముఖ్యంగా ఆసుపత్రికి వచ్చే వారిలో వయోవృద్ధు లు, వికలాంగుల సైతం ఉన్నారు. నడవలేక పోతున్న వయో వృద్ధుల, వికలాంగుల సౌకర్యార్థం వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ఆసుపత్రి సిబ్బంది పై ఉంటుంది, వీల్ చైర్స్ అవసరమైన వారికి ఆసుపత్రి సిబ్బంది స్వయంగా సేవలు అందించాల్సి ఉంటుంది. అయితే కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం ఇందుకు విరుద్ధంగా జరగడం స్థానికులను కలవర పరుస్తోంది. నడవలేక చేరుకునే వారికి సరైన వీల్ చైర్ సేవలు అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉపయోగపడవలసిన వీల్ చైర్స్, ఆసుపత్రిలో నీటి క్యానులు సరఫరాకు సిబ్బంది వినియోగించడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వయోవృద్ధులు, వికలాంగులు నడవలేక ఆసుపత్రి ప్రాంగణంలో అవస్థలు పడుతుంటే మరోవైపు ఆసుపత్రి సిబ్బంది వీల్ చైర్ ద్వారా నీటి క్యానులను తీసుకెళ్లడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఆసుపత్రికి వచ్చే వయోవృద్ధులకు, వికలాంగులకు, రోగులకు అవసరమైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఎంపీడీవో రవిచంద్రను కలిసిన జూలియన్ రాజు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండల నూతన ఎంపీడీవో రవిచంద్రను మర్యాద పూర్వకంగా కలిసిన సత్కరించిన ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు.సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి దుసాలువాతో సత్కరించారు. అనంతరం రేణిగుంట మండలంలో ఆషా సంస్థ చేస్తున్న సేవలను నూతన ఎంపీడీవో కి జూలియన్ రాజు వివరించారు.

## రక్తదాన శిబిరం జయప్రదం చేయండి

**- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 తేది నుండి అక్టోబర్ 2 వరకు భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షులు సూచనలు మేరకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో సేవా పక్షోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణం సరస్వతి ఆడిటోరియం మధు లాడ్జి ఈ సేవ కార్యక్రమంలో ఎన్డీఏ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

## శివుని సేవలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరి వంశీ మరియు రాజ్యసభ సభ్యులు సుధా నారాయణ సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గొప్ప వద్దా వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు కార్యక్రమంలో మజాల బృందమ్మ ఆలయ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# వాహనమిత్ర పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**- తెలుగుదేశం నేత ఎం.సుబ్బయ్య**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి అధికార ప్రభుత్వం చేపట్టిన బాబు షూటింగ్ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలు కింద ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ , ఉన్నత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ పథకాన్ని ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి ఆటో డ్రైవర్లు క్యాబ్ డ్రైవర్లు ఈనెల 16, 17 వ తేదీలలో వాళ్ల వాళ్ల వార్డులు సచివాలయానికి ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు వెళ్లి మీ వాహనాల ఆర్ సి సర్టిఫికెట్ ఎఫ్ సి సర్టిఫికెట్స్ మీ ఆధార్ కార్డు రేషన్ కార్డు కొత్తగా వచ్చిన కరెంట్ బిల్లు ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని వెళ్లి వాహనాలకు సంబంధించిన అన్ని పేపర్స్‌ను సచివాలయం సిబ్బందికి ఇచ్చి మీ పేరు నమోదు చేసుకొని, వాహన మిత్ర పథకాన్ని 15 వేల రూపాయలు పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది : ఎమ్మెల్యే మురళీ



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే డాక్టర్ మురళి మోహన్ అన్నారు. సోమవారం చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్. చెక్కులను లబ్ధిదారులకుపంపిణీచేశారు. ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 95.327 రూపాయలు చెక్కుని సోమవారం అందించాడు. మండలంలోని పి.కొత్తకోట పంచాయతీ మన్నారు పల్లె చెందిన యువరాజుకు రూ.75,900, పాలకూరు గ్రామానికి చెందిన వాసు నాయుడుకి రూ.1,05,579,వేపనపల్లి గ్రామానికి చెందిన దేవరాజ నాయుడుకి రూ. 68,110, వావిల్ తోట గ్రామానికి చెందిన కల్పనకి రూ.75,278 చెక్కులను అందజేశారు. సీఎం సహాయనిది చెక్కులు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే మురళీమోహన్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల మాజీ అధ్యక్షులు చంద్రమౌళి. పారిశ్రామికవేత్త నిత్యానందం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో దేవాలయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎం హరి జవహర్లాల్ సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయకారి నిరాహార అధికారి బాపిరెడ్డి అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయన ఆలయ ప్రాశస్త్యాన్ని అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లలో భక్తులతో ముఖాముఖి మాట్లాడి ఆలయంలో సౌకర్యాలను ఆరా తీశారు. అనంతరం వంటశాలలో లడ్డు ప్రసాదం తయారీని పరిశీలించిన ఆయన  పలుసూచనలు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆయనకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రం కేంద్ర ప్రసాదాలు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. అధికారంలో డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ప్రోటోకాల్ విద్యాసాగర్ ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం ఆలయం పెట్టారు సుదర్శన్ ఏపీ ఆర్ ఓ రవి పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన గౌనివారి శ్రీనివాసులు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు,మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడును శ్రీకాకుళంలోని ఆయన స్వగృహం నందు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అభివృద్ధి విషయాలపై మరియు కుప్పంలో నిర్మించనున్న ఎయిర్పోర్ట్ విషయంపై సాధారణంగా చర్చించినట్టు తెలిపారు.

## వాహన మిత్ర పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభలో శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ పథకాన్ని ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లుసద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి ఆటో డ్రైవర్లు క్యాబ్ డ్రైవర్లు ఈనెల 16, 17 వ తేదీలలో వాళ్ల వాళ్ల వార్డులు సచివాలయానికి ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు వెళ్లి మీ వాహనాల ఆర్ సి సర్టిఫికెట్ ఎఫ్ సి సర్టిఫికెట్స్ మీ ఆధార్ కార్డు రేషన్ కార్డు కొత్తగా వచ్చిన కరెంట్ బిల్లు ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుని వెళ్లి వాహనాలకు సంబంధించిన అన్ని పేపర్స్‌ను సచివాలయం సిబ్బందికి ఇచ్చి మీ పేరు నమోదు చేసుకొని, వాహన మిత్ర పథకాన్ని 15 వేల రూపాయలు పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నేతలు



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఆరిమేను పాడు ఎంపీటీసీ సభ్యులు గుంట మడుగు రఘురామరాజు కుటుంబాన్ని వైకాపా ఓజిలి వైకాపా మండల అధ్యక్షులు పాదర్తి హరనాథ్ రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, వైకాపా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు వెంకటసుబ్బరాజు ,కో ఆప్షన్ సభ్యులు షేక్. ఖాదర్ బాషా, గ్రద్ద గుంట వైకాపా సీనియర్ నాయకులు ప్రసాద్ నాయుడు, అజమతుల్లా సోమవారం పరామర్శించారు. ఇటీవల ఆరిమేను పాడు ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురామరాజు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చే ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రతిభను అందుకున్న టైనీ టాట్స్ విద్యార్థులు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని టై నీ టాట్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్ బాలికలు సూళ్లూరుపేట మండల పరిధిలోని ని కోటపోలూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడ పోటీల్లో సత్తా చాటిన సూళ్లూరుపేట టైని టాట్స్ విద్యార్థులు ప్రథమ ప్రతిభ అందుకున్నారు. ముందుగా ఎస్ జి ఎఫ్ వారు వ్యాయామ ఉపాధ్యాయులు గోపాల్, ప్రభ జోహార్, పవన్, సురేష్ వీరిని సూళ్లూరుపేట టైని టాట్స్ పాఠశాల యాజమాన్యం అభినందించారు  కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టైని టాట్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మీలా దౌర్జన్యాలు చేయలేకే చట్టాన్ని ఆశ్రయిస్తున్నాం: ఎమ్మెల్యే పాశిం



గూడూరు, మేజర్‌న్యూస్: అధికారంలో ఉన్న సమయంలో మీలా దౌర్జన్యాలు చేయలేదని మేము అధికారంలో ఉన్నా ఇపుడూ మీరు దౌర్జన్యాలు చేస్తున్నా చట్టాన్ని ఆశ్రయిండం కూడ తప్పేనా అని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ప్రశ్నించారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. చట్టం అంటే తమకు గౌరవం ఉంది కాబట్టే చట్టాన్ని ఆశ్రయించాము తప్ప మరొకటి కాదని మీకూ మీ అధినాయుడి వలనే అహంకారంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆదివారం మోమిడి గ్రామంలో వైసిపి "పెద్ద" నాయకులు పెద్దలను పరామర్శించి నిరుపేదలను జైలుకు వదిలేసి తమ బుద్ధి చూపించుకున్నారని ఎద్దేవా చేశారు. మోమిడి దౌరజన్యం కేసులో పెద్ద నాయకుడికి బెయిల్ తీసుకున్న పెద్దోళ్లు మత్స్యకారులను జైలుకే పరిమితం చేశారని కనీసం మోమిడి వచ్చినా ఆ పేద కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదని ఆరోపించారు. ఈ ఒక్క సంఘటన చాలు వాళ్లకు పేదలంటే ఎంత చులకనో అర్థం అవుతుందని విమర్శించారు. మత్స్యకారులకు నేను చెపుతున్నా వారితో పని లేదు మీరు వెలుపలకు వచ్చిన వెంటనే ఆ కేసులను రాజీ చేయించి మిమ్మల్ని ఆదుకుంటానని హామీ ఇచ్చారు. తనకు అండగా నిలిచింది నిలుస్తున్న పేద మధ్య తరగతి ప్రజలేనని వారి ప్రయోజనాలే తనకు మిన్న అన్నారు. వారిపై దాడులు భయభ్రాంతులకు గురి చేసి తననుంచి దూరం చేయాలను కుంటే పొరపాటేనని తెలిపారు. నాంచారంపేట, చింతవరం, బల్లవోలు గ్రామాల్లోనూ మీ గూండాలు దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేసిన సంఘటనలు కళ్ల ముందు మెదులాడుతున్నాయని అలాంటి అభాగ్యులకు తన అండ దండ ఎపుడూ ఉంటాయని తెలిపారు. రౌడీ రాజకీయాలకు తన నియోజకవర్గంలో తావు లేదని మీ దగ్గర అలవర్చుకుని ఇంకా ఆ భ్రమల్లో ఉన్న వారిని ఏరేసే పనిలో పోలీసులు ఉన్నారని తెలిపారు. పలువురు నాయకులు వైసిపి నాయకులు అడ్డగోలు విమర్శలపై ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో ఎపి పశు గణాభివృద్ధ సంస్థ డైరెక్టర్ లీలావతి, మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లురాజు, పలగాటి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మైనారిటీ నాయకులు అబ్దుల్ రహీమ్, జలీల్‌బాష, బిజయశేఖర్‌రెడ్డి, మట్టం శ్రవాణి, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిల్లకూరు దశరథరామిరెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, నెలబల్లి భాస్కర్‌రెడ్డి, నరసింహులు, నాగరాజు, మేగనూరు వెంకటకృష్ణయ్య, ముచ్చుకాల నందకుమార్, పచ్చా వెంకటేశ్వర్లునాయుడు, నెల్లూరు మోహన్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.50 లక్షలతో స్టేడియం అభివృద్ధి : ఎమ్మెల్యే పాశిం సునీల్



**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు స్టేడియం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు జిందాల్ కంపెనీ సహకారంతో నిర్మించిన నూతన గ్యాలరీని శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ ప్రారంభించారు. సోమవారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో  ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఉన్న నన్ను మున్సిపల్ చైర్మన్‌గా ఒకసారి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు 40 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని స్టేడియంను క్రీడాకారులు, వాకర్స్ కోసం స్టేడియంను రూ.50 లక్షలతో  క్రీడాకారులకు జిమ్, ప్రహరీగోడ మరమ్మతు లు, ఓపెన్ జిమ్, నూతన ప్రహరీగోడ, ఈ రోజు ప్రారంభించిన అధునాతన హంగులతో నిర్మించిన గ్యాలరీ స్టేడియం ను అన్ని విధాలుగా అభివృద్ధి  చేయడం జరిగిందన్నారు. ఈ నిర్మాణంలో జిందాల్, పెన్వర్ కంపెనీ, జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లు అన్ని విధాల సహకారం అందించారని వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నా మిత్రుడు రాజా కొద్ది మంది క్రీడాకారులతో నన్ను కలిసి స్టేడియంలో ఉన్నటువంటి సమస్యల్ని నా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిపై వెంటనే అందరితో మాట్లాడి శాఫ్ చైర్మన్ రవి నాయుడుని కూడా స్టేడియంకి పిలిపించి శంకుస్థాపన చేయించానని అందరూ కోరుకున్నట్లుగానే తొందరలో నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. అదే విధంగా క్రీడాకారులు వాకర్స్ కి ఎలాంటి ఇబ్బంది లేకుండా లైట్లు కూడా వేయించానని తెలిపారు. ఎవరికైనా ఆరోగ్యం బాగులేకుంటే సి.యం. సహాయనిధి ద్వారా సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిందాల్ కంపెనీ ప్రతినిధులు స్టేడియం అభివృద్ధి కమిటీ కన్వీనర్ వేగూరు రాజేంద్రప్రసాద్, రజనీకాంత్, సుమన్ రెడ్డి ,సుబ్రహ్మణ్యం, విజయ్ కుమార్, లవ కుమార్, దీపక్ ఆకాష్, శర్మ ,వేమా వెంకటేశ్వర్లు, బొడ్డు కృష్ణయ్య, పులిమి శ్రీనివాసులు, రహీం, ఇబ్రాయిల్, ఏసు పాక పెంచలయ్య, మస్తాన్, పురుషోత్తం, ఎంబేటిసాయి,ప్రభాకర్  అన్ని రంగాల క్రీడాకారులు, వాకర్సు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల భూ కబ్జాలు, అక్రమాలపై ఫిర్యాదు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** వైసీపీ నేతల అక్రమాలు,భూ కబ్జాపై సోమవారం చిట్టమూరు తహశీల్దార్ ఎం నరేష్ కు పిట్టివానిపల్లి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పిట్టి రవి ఆధ్వర్యంలో వైసిపి నాయకుల కబ్జాలు, అక్రమాలపై తహశీల్దార్‌కు  అర్జీ సమర్పించి గ్రామస్తులు గోడు వెళ్లబోసుకున్నారు. స్థానికుల కథనం మేరకు రంగనాథపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 1లో16.60 సెంట్లు,36లో 8.50 సెంట్లు,41 లో 18.50 సెంట్లు,మొత్తం 50 ఎకరాల వరకు  ప్రభుత్వ భూములను కొందరు భూస్వాములు ఆక్రమించుకుని కబ్జాకు పాల్పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.రైతు పొలాలకు వెళ్లే బాటను సైతం ధ్వంసం చేసి అక్రమంగా ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు నుంజల మధు,నుంజుల జగదీష్ లు ఇష్టారీతిగా రెచ్చిపోతూ ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడుతూ రొయ్యలగుంటల సాగుకు యత్నిస్తున్నట్లు కూడా ఫిర్యాదుల పేర్కొన్నారు. ఆ సమస్యలపై నాయకులు పిట్టి రవి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కు ఫిర్యాదు చేయగా స్పందించిన ఎమ్మెల్యే  సమస్యను వెంటనే పరిష్కరించాలని చరవాణి ద్వారా అధికారులను ఆదేశించినట్లు నాయకులు తెలిపారు.

## పీజీ ధరాఖాస్తులకు గుడువు పెంపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యామండలి పీజీసెట్–2025 కౌన్సిలింగ్ ప్రక్రియకు సంబంధించి దరఖాస్తులను మరో రెండు రోజులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు నాగార్జున వర్సిటీ పీజీసెట్ కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వర్సిటీలకు సంబంధించి పలు పీజీ కోర్సులలో 10వేల వరకు దరఖాస్తులు అందాయని తెలిపారు. దీంతో మరో రెండు రోజుల పాటు పీజీ కోర్సులకు గడువు పెంచడం జరిగిందన్నారు. 20న ఆప్షన్ల మార్పుకు అవకాశం కల్పించి 22, 23 వతేదీన సీట్ల కేటాయింపు ప్రక్రియను చేపట్టనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో  ఇంజనీర్స్ డే



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యానగర్‌లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో భారతరత్న డా ఎం మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ని పురస్కరించుకొని సోమవారం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డేని నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల డైరెక్టర్ డా వి. విజయ కుమార్ రెడ్డి విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా . పివి. సుబ్బారెడ్డి  మాట్లాడుతూ నేటి భారతీయ నవయువ ఇంజనీర్లు సమాజంలో ప్రస్తుతం మనం ఎదురుకుంటున్న వరదలు వంటి సమస్యలకు ఇంజనీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశం ముందుంచాలని,అప్పుడే మనం విశ్వేశ్వరయ్య కన్న కలలు ఆశయాలు సాధించిన వారమవుతామని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాస రచన, టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలను నిర్వహించి గెలుపొం దిన విజేతలకు కళాశాల డైరెక్టర్ చేతుల మీదుగా  బహుమతి ప్రధా నోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో  ప్రిన్సిపాల్ డా.ఎం. శ్రీనివాసులు, డీన్ (అడ్మినిస్ట్రేషన్)  డా .డి. శ్రీనివాస్,సివిల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఇంచార్జ్ పి. దిలీప్ కుమార్, అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు.

## కిచెన్ గార్డెన్ పరిశీలించిన ఎంఈఓ



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగరి మండలం నెత్తం కండ్రిగ ఉన్నత పాఠశాల కిచెన్ గార్డెన్ ఎం ఈ ఓ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సాంప్రదాయ పద్ధతిలో పండించిన కూరగాయలను  విద్యార్థులకు వడ్డించడం ద్వారా పిల్లలలో పోషక విలువలు పెంచవచ్చునన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమా శంకర్, ఉపాధ్యాయులు రామరాజు, విఎల్ బాబు, నాదముని, పద్మజ, కే బాబు, సుమతి, శైలజ, మునికుమార్ పాల్గొన్నారు.

### నగర ప్రజల సమస్యల పరిష్కారంలో

# చిత్తూరు కార్పొరేషన్ కమిషనర్ ప్రత్యేక చొరవ

**పీజీఆర్ఎస్‌లో కనిపించని అధిక ప్రజా సమస్యల ఫిర్యాదులు**

**ఫిర్యాదుల కోసం వేచి చూసిన అధికారులు**

**శభాష్ కమిషనర్ అంటూ ప్రశంసలు**



**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైన ఆ సమస్యను తక్షణం పరిష్కరించాలని కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారుల హాజరుతో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్‌ను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా చిత్తూరు జిల్లాలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైన దానిని తక్షణ స్పందించేందుకు జిల్లా కలెక్టర్ చూపుతున్న ప్రత్యేక చొరవని ఆదర్శంగా తీసుకొని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాలతో చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం ఎలా ఉన్న జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో మాత్రం ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే విధంగా చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నగరపాలక సంస్థ అధికారులకు ప్రత్యేకంగా ప్రజల పక్షాన ఉండాలని చెప్పడంతో అందుకు అనుగుణంగా కమిషనర్ నరసింహప్రసాద్ ఇతర శాఖ అధికారులతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కేవలం సోమవారమే కాకుండా ప్రతిరోజు కూడా ప్రజలకు ఏ సమస్య ఏర్పడిన ఆ సమస్యలను నేరుగా నగరపాలకసంస్థ కార్యాలయంలో కమిషనర్ దృష్టికి తీసుకురావాలని చెప్పడంతో రోజు కార్పొరేషన్ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఫిర్యాదుదారులు క్యూ కట్టడంతో ఆ సమస్యలను పరిష్కరించేందుకు కమిషనర్ ఆధ్వర్యంలో అన్ని విభాగాలు అధికారులు చేస్తున్న కృషి ప్రశంసనీయంగా మారింది. అంతేకాకుండా కమిషనర్ నరసింహ ప్రసాద్ ఒక అడుగు ముందుకేసి ప్రజా సమస్యలను తక్షణమే తెలిసే విధంగా వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటుచేసి అందుకు నెంబర్‌ను ప్రత్యేకంగా అందించి దాని ద్వారా కూడా ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలని చెప్పడంతో చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో సమస్యలు ఉన్నవారు ఆ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ వెళుతున్నారు. ఫిర్యాదు దారులు రానురాను తగ్గిపోవడంతో అధికారులు ఏమో ప్రతి సోమవారం ఫిర్యాదు దారుల కోసం వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడడం సోమవారం కనిపించింది. అధికారుల కోసం ఫిర్యాదుదారులు వేచిఉండే దినాలు పోయి ఫిర్యాదు దారుల కోసం అధికారులు వేచి ఉండే పరిస్థితి చిత్తూరు నగరపాలక సంస్థలో మాత్రమే కనిపించడం బట్టి చూస్తే ముఖ్యమంత్రి ఆశయాన్ని, జిల్లా కలెక్టర్ చొరవను, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాలను నగరపాలకసంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధికారులు తూచా తప్పకుండా పాటించడం వల్లే ప్రజల నుండి సమస్యల ఫిర్యాదులు తగ్గుముఖం పట్టిందని తెలుస్తోంది. ప్రజల సమస్యలను నిరంతరం తెలియజేయడమే కాకుండా ప్రజల కోసం అధికారులు చేస్తున్న సేవలను కూడా ఖచ్చితంగా ప్రజల ముందుకు తీసుకురావడం నేటి దినపత్రిక సూర్య కర్తవ్యంగా భావించి ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించే అన్ని శాఖల గురించి కూడా ప్రజల ముందుకు తీసుకురావాలని భావిస్తోంది.

# గురువులకు ఘన సత్కారం

**తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నిలిచిన అపుస్మా**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వేదికగా "బెస్ట్ టీచర్ అవార్డ్స్ ఫెలిసిటేషన్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పుత్తలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీ మోహన్, ఎంఎల్సీ ఎం.వి.రామచంద్ర రెడ్డి, ఏపీ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ, తుడా చైర్మన్ డా.సి.దివాకర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్.కుమార్, పలువురు గౌరవ అతిథులు విచ్చేసి వేడుకను మరింత ప్రతిష్టాత్మకం చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవాధ్యకులు డా.ఎన్.విశ్వనాథ్‌రెడ్డి, అధ్యక్షులు డా.టీ.వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అప్పుస్మా రాష్ట్ర అధ్యక్షులు కె.తులసివిష్ణుప్రసాద్, రాష్ట్ర నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి, పి.వి.రమణరెడ్డి, కె.ఎస్.వాసు, ఎస్.శ్రీనివాసులురెడ్డి, వి.ఆర్.రెడ్డి, జిల్లా నాయకులు బి.రవీంద్రరెడ్డి, ఎస్.భాస్కర్‌రాజు, ఓ.వెంకట రమణరెడ్డి, డి.జి.రఘు నారాయణరావు, వై.జనార్ధన రెడ్డి, ఎస్.ఎం.బాషా, డా.టి.రామకృష్ణ రెడ్డి, ఆర్.శ్రీధర్‌రెడ్డి, డా.ఎన్.మాధవి, కె.గిరికుమార్ రెడ్డి, పి.వెంకటేశ్ బాబు, జి.వి.పవన్ కుమార్,ఎం. సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు. అనంతరం రాయలసీమ జోన్ వ్యాప్తంగా వివిధ ప్రైవేట్ పాఠశాలల నుండి ఎంపిక చేసిన 500మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు ముఖ్య అతిథులు వచ్చే "బెస్ట్ టీచర్ అవార్డ్స్" ప్రదానం చేసి సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలు, త్యాగం, నిబద్ధత, విద్యారంగంలో చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమం విశేషంగా నిలిచి తెలుగు బుక్ఆఫ్ రికార్డ్స్‌లో నమోదయ్యే ఘనత సాధించింది.



# మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు ఆదర్శనీయం

**ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కె.సంతోష రావు**

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధికి మోక్షగుండం విశ్వేశ్వరాయ సేవలు ఆదర్శనీయమని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సిఎండి సంతోష రావు మాట్లాడుతూ ఇంజనీరుగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ అనేక నిర్మాణాత్మక పనులను చేపట్టి ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచారన్నారు. పేద కుటుంబంలో జన్మించినప్పటికీ ఆయన నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సమాజాభివృద్ధిలో




మరపురాని పాత్రను పోషించారన్నారు. పనినే దైవంగా భావిస్తూ, రోజుకు 18గంటల పాటు పనిచేసిన ఆయనను అప్పట్లో భారతప్రభుత్వం భారతరత్న బిరుదుతో గౌరవించడం గొప్పవిషయమన్నారు. నేటి ఇంజనీర్లు మోక్షగుండం అడుగుజాడల్లో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ప్రాజెక్ట్స్ పి.అయూబ్ ఖాన్, చీఫ్‌జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్డి) ఎన్.శోభా వాలెంటీనా, జనరల్ మేనేజర్లు రామచంద్రరావు, కృష్ణారెడ్డి, రమేష్, ప్రసాద్, సురేంద్రరావు, మురళీ కుమార్, వెంకటరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహావిష్కరణ....** భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఎపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం అసోసియేషన్ అతిథిగృహ ప్రాంగణంలో మోక్షగుండం విగ్రహాన్ని ఎపిఎస్పిడిసిఎల్ సీఎండి కె.సంతోషరావు, పూర్వపు సిఎండిలు కలాల రంగనాథం, పంగూరు గోపాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. వక్తలు మాట్లాడుతూ మోక్షగుండం సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆదనపు ప్రధాన కార్యదర్శి డి.నాగరాజు, డిస్కమ్ కార్యదర్శి పుల్లా బాలాజీ, ఉపాధ్యక్షులు ఉయ్యాల రమేష్, బ్రాంచ్ సెక్రటరీ కె.జయప్రకాష్, సభ్యులు మునిప్రసాద్, భాస్కర్ నాయుడు, స్వాతి, రవికుమార్, వెంకటలక్ష్మి, గుణశేఖర్, మాధవ రావు పాల్గొన్నారు.



## టీటీడీ ట్రస్ట్‌లకు రూ.20లక్షల విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో చైర్మన్ క్యాంప్ కార్యాల యంలో చైర్మన్ బీఆర్ నాయుడుని కలిసి విరాళం డిడిలను అందజేసిన మంగళగిరికి చెందిన మన్యం శ్రీనివాసరావ్, అరుణ దంపతులు. కుమార్తెలు మన్యం హారిక పేరుపై ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్ట్‌కు రూ.10,00,116 మన్యం హరిత పేరుపై ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.10,00,116 విరాళం. టీటీడీ బోర్డు సభ్యురాలు జానకీదేవి సమక్షంలో విరాళం అందజేసిన దాతలు, దాతలను అభినందించిన చైర్మన్.

# సాంబయ్య కండ్రిగ కట్టమంచి రహదార్లకు భూమి పూజ

**3.67 లక్షల వ్యయంతో బి.టీ రోడ్డు నిర్మాణం**

**పనులను ప్రారంభించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం**

**హర్షం వ్యక్తం చేస్తున్న సాంబయ్య కండ్రిక ప్రజలు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని సాంబయ్య కండ్రిక- కట్టమంచి రహదారులను 3.67 లక్షల వ్యయంతో నిర్మించనున్నారు. బిటీ రోడ్ల పనులను సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ భూమి పూజ చేసి, అనంతరం హిటాచ్చి డ్రైవర్‌గా మారి స్వయంగా పనులను ప్రారంభించారు. 2024సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గతుకులమయైన సాంబయ్యకండ్రిగ కట్టమంచి రహదారి దీర్ఘకాలిక సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపామన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదికూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి పాలనా దక్షతకు చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. బిటీ రోడ్ల నిర్మాణం పూర్తి అయితే చిత్తూరు నగరం నూతన హంగులను సంతరించుకుంటుందని వారు తెలియజేశారు. అంతేకాకుండా ఎన్నో ఏండ్లుగా నరకయాతన అనుభవిస్తున్న స్థానిక ప్రజలకు ఉపశమనం కలుగుతుందని ఎంపీ, ఎమ్మెల్యే అన్నారు. కాగా సాంబయ్య కండ్రిగ - కట్టమంచి రహదార్ల నిర్మాణ పనులకు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్



భూమి పూజ చేయడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. కూటమి ప్రభుత్వానికి, ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, 5వ డివిజన్ కార్పొరేటర్ హరిణి రెడ్డి, ఎమ్మెల్యే సోదరులు జీవన్, కార్పొరేటర్ అశోక్, చిత్తూరు నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతను సంక్షేమ అంశంగా కాకుండా జాతీయ అభివృద్ధిగా చూడాలి

## మహిళా సాధికారత లేకుండా వికసిత భారత్ సాధ్యం కాదు

### లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్, తిరుపతిలో నిర్వహిస్తున్న



"మహిళా సాధికారతపై పార్లమెంటు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు రెండవ చివరి రోజులో భాగంగా సదస్సుకు చేరుకున్న వివిధ రాష్ట్రాలకు చెందిన డెలిగేట్లు. సోమవారం ఉదయం తిరుపతిలోని స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగిన'మహిళా సాధికారత సదస్సుకు హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా , రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి స్వాగతం పలికిన పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి.అయ్యన్నపాత్రుడు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ చైర్ పర్సన్ ఎమ్. జకియా కానం, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర మహిళా సంక్షేమకమిటీ చైర్పర్సన్ గౌరు చరితారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర,తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.రెండవ రోజు నిర్వహించిన జాతీయమహిళా సాదికారత సదస్సును జాతీయ గీతం రాష్ట్ర గీతాలాపనలతో సభ ప్రారంభమైంది. మహిళా సాధికారతను కేవలం సంక్షేమ అంశం



గా కాకుండా జాతీయ అభివృద్ధి యొక్క పునాది అనే కోణంలో చూడాలని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా గుర్తు చేశారు. మహిళా విద్యావిప్లవానికి శ్రీకారం చుట్టిన సావిత్రి బాయి ఫూలే వంటి సంస్కర్తల పాత్రను ఆయన గుర్తుచేశారు. మహారాష్ట్రలో వృద్ధ మహిళలకు గ్రామాల్లో విద్య అందించిన పాఠశాలల ఉదాహరణను ప్రస్తావించారు. ఇలాంటి కార్యక్రమాలు నేటి విధానాలకు ప్రేరణగా నిలుస్తాయని చెప్పారు. గ్రామీణ, వెనుకబడిన వర్గాల మహిళలు విద్య, వ్యాపారారంభం, సమాజంలో నాయకత్వం వంటి రంగాల్లో సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ, విప్లవాత్మక ఫలితాలు ఇస్తాయని స్పీకర్ అన్నారు.

**జండర్ బడ్జెట్‌పై ఓంబిర్లా అభిప్రాయం...** లింగ స్పందనాత్మక బడ్జెటింగ్ కేవలం ఆర్థిక పద్ధతి మాత్రమే కాదు, మహిళల అవసరాలను జాతీయ అభివృద్ధి కార్యక్రమంలో సమగ్రంగా కలిపే సామాజిక–ఆర్థిక మోడల్" అని స్పీకర్ హైలైట్ చేశారు. బడ్జెట్లు మహిళలకు ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు, ఉపాధి సమాజంలోని ప్రతి వర్గానికి విస్తరించాల్సిన అవసరం ఉందని, తద్వారా మహిళలు భారతదేశ ప్రగతిలో సమాన భాగస్వాములుగా నిలవగలరన్నారు. సామాజిక న్యాయ సాధనాలుగా మారాలన్నారు. వనరుల కేటాయింపులో లింగ దృష్టికోణం అనుసరించడం ద్వారా మహిళల అవసరాలు అంచున కాకుండా ప్రధాన ప్రణాళికల్లో భాగం అవుతాయని స్పీకర్ పేర్కొన్నారు.

**మహిళా పురోభివృద్ధికి కేటాయింపులు పెరగాలి...** విద్య ఇతర రంగాల కోసం మహిళా పురోభివృద్ధికి బడ్జెట్ కేటాయింపులు పెంచాల్సిన అవసరాన్ని పార్లమెంట్ స్పీకర్ ఓం బిర్లా గుర్తు చేశారు. మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర విభాగాల్లో జెండర్ బడ్జెట్ సెల్స్ ఏర్పాటు చేయాలని, మహిళల ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు, వ్యాపారారంగం, రుణ సౌకర్యాల కోసం కేటాయింపులను పెంచాలని, ఫలితాలను ప్రాతిపదికన డేటా ద్వార పర్యవేక్షించాలని స్పీకర్ సూచించారు. ఇవి బడ్జెట్లను సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధనాలుగా మారుస్తాయనన్నారు.

**డిజిటల్ సాక్షరత మిషన్ అవసరం....** కొత్త సాంకేతికతల అవకాశాలు, సవాళ్లను ప్రస్తావిస్తూ, డిజిటల్ యుగంలో మహిళలు వెనుకబడకూడదని స్పీకర్ ఓంబిర్లా అన్నారు. గతంలో వయోజనుల్లో అక్షరాస్యత పెంచడానికి ప్రత్యేకశ్రద్ధ తీసుకున్న విష యాన్ని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ప్రస్తావించారు. అదేకోణంలో మహిళల్లో డిజిటల్ అక్షరాస్యత పెంచడానికి ప్రత్యేకంగా డిజిటల్ సాక్షరతా మిషన్ అమలు చేయాలని ఆయన సూచించారు.



**రోడ్‌మ్యాప్ స్పష్టం...** మహిళా సాధికారతకు స్పష్టమైన రోడ్‌మ్యాప్ ప్రతిపాదించారని ఓంబిర్లా వెల్లడించారు. అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో లింగ దృష్టికోణం అనుసరించడం, ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలు, వ్యాపారరంగం కోసం కేటాయింపులను పెంచడం, జెండర్ స్పందనాత్మక బడ్జె టింగ్ను సంస్థాగతం చేయడం జాతీయ రాష్ట్ర స్థాయిలలో చేయడం, జాతీయ, రాష్ట్ర స్థాయిలలో సాంకేతిక సామ ర్థ్యాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలు తీర్మానంలో ప్రస్తావించారన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మనమందరం కలసి నడిస్తే, మహిళల సాధికారత ఒక కల కాదు అది త్వరిలోనే ఒక సత్యం అవుతుంది. మొదటిగా ఈ రెండు రోజులు జరిగిన తొలి మహిళా సాధికారతపై పార్లమెంటు శాసనసభ కమిటీల జాతీయ సదస్సు విజయ వంతంగా పూర్తవడంలో



సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ రెండు రోజులు సదస్సులో విశ్లేషించిన సమస్యలు, జరిగిన చర్చలు, పంచుకున్న అనుభవాలు ఇవన్నీ కలిపి మనకో కొత్త దిశ, కొత్త ఆత్మ విశ్వాసాన్ని ఇస్తాయన్నారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ మహిళా సాధికారత కమిటీ ఏప్రిల్ 23, 1997లో స్థాపించడం జరిగిందన్నారు. 28 సంవత్సరాల తరువాత మొదటి సారిగా ఇంత విస్తృతస్థాయిలో ఈ సమావేశం జరగ డం చారిత్రక ఘట్టమన్నారు. లోక్‌సభ స్పీకర్, దగ్గుబాటి పురంధేశ్వరి చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. భారత పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ చైర్‌పర్సన్ పురందేశ్వరి మాట్లాడుతూ మహిళాసాధికారతపై శాసనసభ కమిటీ స్థాపన 198లో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ప్రారంభమైందని, ఆ తర్వాత ఇతర రాష్ట్రాలలో కూడా ఇది ఏర్పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ మహిళలు సమాజంలో ముఖ్యమైన పాత్రధారులని, లింగ సమానత సాధనలో పురోగతి అవసరమన్నారు. ఉపనిషత్తులు, పురా ణాలు మైత్రేయి, గార్గి వంటి ప్రాచీన తత్త్వజ్ఞానుల శిక్షణల ఆధారంగా మహిళా సాధికారతపై ఇచ్చిన ప్రసంగాలను ప్రశంసించారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా రిమార్కులపై అభినందనలతో, భారత్‌లో లింగ సమానతా ర్యాంక్ మెరుగుదల అవసరం ఉందన్నారు. అనంతరం రెండు రోజుల పాటు సదస్సుకు హాజరైన వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా ప్రతినిధులకు కలంకారి చీరలు, శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి ప్రసాదాలను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి, వారి సతీమణితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, లైజన్ అధికారులు. వివిధ రాష్ట్రాల డెలిగేట్లు, సూళ్ళూరుపేట, పుట్టపర్తి, జిల్లాల ఎమ్మెల్యేలు, నెలవల విజయశ్రీ, పల్లె సింధూరా రెడ్డి, తుడా చైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి, తిరుపతి బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, జిల్లా అధికారులు, రాష్ట్ర శాసనవ్యవస్థకు సంబందించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 21 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## మూడు కార్లు స్వాధీనం, ఒక స్మగ్లర్ అరెస్టు

## కార్లలో లోడ్ చేస్తుండగా దాడి చేసిన టాస్క్ ఫోర్సు పోలీసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కరకంబాడి రోడ్డులోని టీఎన్ పాళెం అటవీ ప్రాంతంలో మూడు కార్లలో లోడ్ చేస్తున్న ఎర్రచందనం చెట్ల వేర్లతో సహా 21దుంగలను పట్టుకుని, మూడు కార్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక స్మగ్లరును అరెస్టు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ అధ్వర్యంలోని టీ.విష్ణుకుమార్ టీమ్ ఆదివారం అటవీ సిబ్బంది చైతన్య, కిషోర్ లతో కలసి మామండూరు నుంచి కరకంబాడి మీదుగా కూంబింగ్ చేపట్టారు. వీరు కరకంబాడి రోడ్డులోని టీఎన్ పాలెం సమీపంలోని ఒక షాపింగ్ మాల్ వెనుక వైపుకు సోమవారం ఉదయానికి చేరుకున్నారు. అక్కడ కొందరు వ్యక్తులు మూడు కార్లలో ఎర్రచందనం దుంగలు లోడ్‌చేస్తూ కనిపించారు. దీంతో వారిని చుట్టుముట్టేందుకు ప్రయత్నించగా, వారు పారిపోసాగారు, అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనిని చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పట్టుబడిన వాటిలో 19ఎర్రచందనం చెట్ల వేర్లు కాగా, రెండు దుంగలు ఉన్నాయి. మొత్తం 21 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, కార్లతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన వ్యక్తిని డీఎస్పీ వీ.శ్రీనివాస్ రెడ్డి. ఎసీఎఫ్ జె.శ్రీనివాస్ విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# పార్లమెంటు స్పీకర్‌ను కలసిన రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో రెండు రోజులు జరిగిన జాతీయమహిళా సాధికార సదస్సుకు విచ్చేసిన పార్లమెంట్ స్పీకర్ ఓంబిర్లాను సోమవారం రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే బిజెపి ఎంపీ పురందేశ్వరితో పాటు పలువురు



ఎంపీలను, వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళ ప్రజా ప్రతినిధులను కలవడంతో పాటు రుద్రకోటి సదాశివం సదస్సులో పాల్గొన్నారు. రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ భారత దేశంలో మహిళల స్వయం సమృద్ధి, ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తుందనిలో ఎలాంటి సందేహం లేదన్నారు.

# టీటీడీకి ఎలక్ట్రిక్ వాహనం విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** బెంగుళూరుకు చెందిన టివోల్ట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.15,94,962 విలువైన మొంట్రా ఎలక్ట్రిక్ ఏవియేటర్ వాహనాన్ని సోమవారం టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ముందు వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాలను శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.



# ముక్కంటి సేవలో దేవాలయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయకారి నిరాహార అధికారి బాపిరెడ్డి అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆయన ఆలయ ప్రాశస్త్యాన్ని అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లలో భక్తులతో ముఖాముఖి మాట్లాడి ఆలయంలో సౌకర్యాలను ఆరా తీశారు. అనంతరం వంటశాలలో లడ్డు ప్రసాదం తయారీని పరిశీలించిన ఆయన పలుసూచనలు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆయనకు స్వామి అమ్మవార్ల శేష వస్త్రం కేంద్ర ప్రసాదాలు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. అధికారంలో డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ప్రోటోకాల్ విద్యాసాగర్ ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం ఆలయం పెట్టారు. సుదర్శన్ ఏపీ ఆర్ఓ రవి పాల్గొన్నారు.





## తాతయ్య గుంట గంగమ్మను దర్శించుకున్న ఎస్పీ దంపతులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారిని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఎస్పి సుబ్బరాయుడు దంపతులు ఆలయం వద్దకు చేరుకోగానే తాతయ్యగుంట గంగమ్మ గుడి ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు . ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి తో పాటు చైర్మన్ మహేష్ యాదవ్ అమ్మవారి తీర్థప్రసాదాలను ఎస్పీ దంపతులకు అందజేశారు. అమ్మ వారి ఆలయ విశిష్టత, ప్రాశస్త్యం గురించి చైర్మన్ మహేష్ యాదవ్ జిల్లా ఎస్పీకి వివరించారు.

## యువ ఇంజనీర్లకు విశ్వేశ్వరయ్య ఆదర్శం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కోట్లాది మంది భక్తుల కష్టాలను తెలుసుకుని మొదటి ఘాట్ రోడ్డును రూపకల్ప చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎందరో యువ ఇంజనీర్లకు ఆదర్శ నీయమని కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి కొనియాడారు. కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల, సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మోక్షగండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తిరుమల మొదటి ఘాట్ నిర్మాణంలో మోక్షగండం అందించిన సేవలు నేటి యువత అధ్యయనం చేసి నూతన విషయాలు పరికరాలు కలుగును సమాజానికి ఉపయోగపడాలని కోరారు. అనంతరం డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు లోగో క్రియేషన్, వర్కింగ్ మోడల్స్, ఎలొక్యూషన్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థు లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం. రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం.అరవిందుకుమార్ రెడ్డి, వైస్-ప్రిన్సిపాల్ డా.ఎన్.వాసు, సివిల్ విభాగ అధిపతి బి.బాలకృష్ణభరత్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణలో శ్రీ కాల భైరవ స్వామి



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో శ్రీ కారకంరేశ్వర స్వామి ఆలయంలో వెలసియున్న శ్రీ కాలభైరవ స్వామికి ప్రత్యేక అష్టమి పూజల సందర్భంగా విశేషమైన పుష్పాలతో వైభముగా పుష్పాలంకరణ చేయబడినది. స్థానిక భక్తులు, నగరి పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి అభిషేక అర్చనలో పాల్గొన్నారు అభిషేక అనంతరము విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు పుష్పాలంకరణ సేవలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు

## మేనేజ్మెంట్ సీట్లు భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఎంబీఏ విభాగంలోని మేనేజ్మెంట్ సీట్లు భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ పి.సువర్ణలతాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు 19వ తేదీ శుక్రవారం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఎంబీఏ డిపార్ట్మెంట్లో హాజరు కావాలన్నారు. పూర్తి వివరాల కొరకు వెబ్‌సైట్‌ను సందర్శించగలరని సూచించారు.

## యువతరంగ్ పోస్టర్లు ఆవిష్కరణ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ స్టూడెంట్ వెల్ఫేర్-కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో వచ్చేనెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానున్న యువతరంగ్- 2025 కార్యక్రమాన్ని సంబంధించిన పోస్టర్ ను అధికారులు విడుదల చేశారు. ఈ మేరకు సోమవారం వర్సిటీలో వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, శాప్ చైర్మన్ రవినాయుడు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ అక్టోబర్ 16 నుంచి మూడు రోజులు పాటు వర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులకు అంతర్ విశ్వవిద్యాలయాల సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో వక్తృత్వ, సంగీతం, నృత్య, థియేటర్, ఆర్ట్స్ వంటి 10 రకాల విభాగాలలో పోటీలను నిర్వహించి ప్రతిభా వంతులను ఎంపిక చేస్తామని తెలిపారు. శాప్ చైర్మన్ జరగబోయే క్రీడలకు శాప్ ద్వారా అమౌంట్ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కల్చరల్ విభాగం డైరెక్టర్ మురళీధర్, డాక్టర్ పత్తిపాటి వివేక్ మాట్లాడుతూ గత సంవత్సరం ఛాంపియన్షిప్ యూనివర్సిటీ కైవసం చేస్తుందని, ఈసారి 40 కళాశాలల నుంచి భారీ స్థాయిలో క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీ వెంకటేశర్లు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి, వెంకటేశర్లు, శ్రీనివాసులు, సుబ్బారావు, వరదరాజన్ విజయసారథిరెడ్డి, డాక్టర్ పాకనాటి హరికృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పరమ శివుని సేవలో ఎమ్మెల్యే సౌమ్య



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్ :** నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయ మండపంలో స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదం వేద పండితుల ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో ఏపీఆర్ఓ రవి ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## మోక్షగుండం సేవలు ఆదర్శనీయం: ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** సమాజాభివృద్ధికి మోక్షగుండం విశ్వేశ్వ రాయ సేవలు ఆదర్శనీయమని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ ఇంజనీరుగా భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ అనేక నిర్మాణాత్మక పనులను చేపట్టి ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచారన్నారు.పేద కుటుంబంలో జన్మించినప్పటికీ ఆయన నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సమాజాభివృద్ధిలో మరపురాని పాత్రను పోషించారన్నారు.పనినే దైవంగా భావిస్తూ, రోజుకు 18 గంటలపాటు పనిచేసిన ఆయనను ఆప్పట్లో భారత ప్రభుత్వం భారత రత్న బిరుదుతో గౌరవించడం గొప్ప విషయమన్నారు. నేటి ఇంజనీర్లు మోక్షగుండం అడుగుజాడల్లో నడుస్తూ,ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ప్రాజెక్ట్స్ పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్ (హెచ్ఆర్డి) ఎన్. శోభా వాలెంటీనా, జనరల్ మేనేజర్లు రామచంద్రరావు, కృష్ణా రెడ్డి, రమేష్, ప్రసాద్, సురేంద్ర రావు, మురళీ కుమార్, వెంకటరాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**మోక్షగుండం విశ్వేశ్వరాయ విగ్రహావిష్కరణ:** భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరాయ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఎపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం అసోసియేషన్ అతిథి గృహ ప్రాంగణంలో మోక్షగుండం విగ్రహాన్ని ఎపిఎస్పిడిసిఎల్ సీఎండి కె. సంతోషరావు, పూర్వపు సిఎండిలు కలాల రంగనాథం, పంగూరు గోపాల్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మోక్షగుండం సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఇబి ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆదనపు ప్రధాన కార్యదర్శి డి. నాగరాజు, డిస్కమ్ కార్యదర్శి పుల్లా బాలాజీ, ఉపాధ్యక్షులు ఉయ్యాల రమేష్, బ్రాంచ్ సెక్రటరీ కె. జయప్రకాష్, సభ్యులు మునిప్రసాద్, భాస్కర్ నాయుడు, స్వాతి, రవికుమార్, వెంకటలక్ష్మి, గుణశేఖర్, మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూ అడుగడుగున ఆటంకాలు

**- నేపాల్ ను తలపిస్తున్న వర్సిటీ అధికారుల తీరు**
**- రౌండ్ టేబుల్ సమావేశాన్ని అడ్డుకున్న అధికారులు**
**- వర్సిటీ పరిపాలనా భవనం ఎదుట విద్యార్థి సంఘాల సమావేశం**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ అధికారుల తీరుపై విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి, వర్సిటీలోని సమస్యలపై సోమవారం అన్నమయ్య భవనంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని వర్సిటీ అధికారులు అడ్డకట్ట వేశారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థి సంఘాల నాయకులు యూనివర్సిటీ పరిపాలనా భవనం ఎదుట బైటాయించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఐసా, పీడీఎస్ఓ, ఎన్ఎస్ఈయూఐ, జీఎన్ఎస్, జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కో-కన్వీనర్ అశోక్ కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 70 ఏళ్ల విశ్వవిద్యాలయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, కూటమి ప్రభుత్వం నియమించిన ఇన్ఛార్జ్ ఉపకులపతి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు విద్యార్థి సంఘాలను అప్రజాస్వామిక పద్ధతుల్లో అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నేపాల్ ను తలపించే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. యూనివర్సిటీ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ, అవినీతి బయట పెడుతున్నందుకు ప్రతీకారంగా ఈ ఉత్తర్వులు జారీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై సెమినార్ హాల్లు కేవలం అధ్యాపకుల లెటర్ ప్యాడ్ పై మాత్రమే ఇస్తామని నిర్ణయించి, ఎవరైనా అధ్యాపకులు విద్యార్థి సంఘాల తరపున లెటర్ పాడ్ ఇస్తే వారి జీతాలు నిలిపివేస్తామని రిజిస్ట్రార్ భూపతి నాయుడు బెదిరిస్తున్నారని వాపోయారు. వర్సిటీ అధికారుల తీరు మారకుంటే పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వీసీకి వినతి పత్రం సమర్పించారు. అనంతరం విసి అప్పారావు మాట్లాడుతూ రేపటి నుంచి పాత విధానంలోనే సెమినార్ హాల్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థి సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అక్బర్, రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఉదయ్, ప్రవీణ్, ఎన్ఎస్యూఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, ఏఐఎస్ఐ కార్యదర్శి చిన్నా, జీఎన్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు శివశంకరా నాయక్, పీడీఎస్ఈయూ కార్యదర్శి లోకేష్, జై భారత్ నేషనల్ పార్టీ విద్యార్థి విభాగం రాయలసీమ కన్వీనర్ భార్గవ్, పాటు సుమారు 10 విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చదువు తోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** నగరి మండలం నెత్తం కండ్రిగ ఉన్నత పాఠశాలను ఎం ఈ ఓ నమశ్శివాయ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను టీచర్స్ హ్యాండ్ బుక్కులను ఎండిఎం రిజిస్టర్ లను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే చదవడం ఒకటే మార్గం అని అన్నారు. కార్యక్రమంలో హెచ్ ఎం ఉమాశంకర్ ఉపాధ్యాయులు నాదముని కే బాబు రామరాజు వి ఎల్ బాబు పద్మజ సుమతి శైలజ పాల్గొన్నారు.

## మీకోసం - ప్రజా పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి 85 ఫిర్యాదులు వచ్చాయి : అదనపు ఎస్పీ**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బ రాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పి నాగభూషణ రావు నేర విభాగం వారు "మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా 85 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి జిల్లా అదనపు ఎస్పీ 85 ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చును. ఆ ఫిర్యాదులను మీకోసం - ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని అదనపు ఎస్పీ నాగభూషణరావు నేర విభాగం వారు జిల్లా ప్రజలకు తెలిపారు.

## ఈనెల 29న కుప్పం విద్యుత్ సహకార సంఘం సర్వసభ్య సమావేశం



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఈ నెల 29నకుప్పం విద్యుత్ సహకార సంఘం (రెస్కో) సర్వసభ్య సమావేశం నిర్వహించ నున్నట్లు రెస్కో చైర్మన్ విజీ ప్రతాప్ కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశం కుప్పం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరుగుతుందన్నారు. ఈ సమావేశం పాలకవర్గం అనుమతితో, అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ డిపార్ట్మెంట్ ఆంధ్రప్రదేశ్ వారికి ఉత్తర్వులను అనుసరించి నిర్వహిస్తామన్నారు. ప్రధానంగా ఈ సమావేశంలో పాలకవర్గం నివేదిక, కుప్పం రెస్కో సొసైటీ బైలా సవరణ, కమిషనర్ పర్ కోపరేషన్ అండ్ రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ గుంటూరు వారు సమర్పించిన 1964 విచారణ, 51, నివేదిక అందజేయుట గురించి, రెస్కో చైర్మన్ అనుమతితో ఇతర అజెండాలపై చర్చించడం జరుగుతుందన్నారు. పాలక మండలి సభ్యులు, వినియోగదారులు ఈ మహాజన సభలో పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.

## స్పీకర్‌ని కలిసిన జిల్లా ఉపాధ్యక్షులు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడిని బిజెపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.తిరుపతి పట్టణంలో సోమవారం జరిగిన మహిళా సాధికారిత జాతీయ సదస్సులో అయన ముఖ్య అతిథులుగా పాల్గొన్న సందర్భంగా వారిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.అనంతరం జిల్లాలోని పలు రాజకీయ విషయాలను వారితో చర్చించారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- కమిషనర్ నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక కార్యాలయంలో సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయి విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీ ఆర్ఎస్‌లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా పి.లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎసీపీ నాగేంద్ర, ఆర్వో గోపాలకృష్ణ వర్మ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కొండమల్లీశ్వర స్వామికి పాలభిషేకం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి పాలాభిషేకపూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.



## డీన్ ప్రొఫెసర్ జి.గంగరాజుకు ఘన సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ పశువైద్య వర్సిటీ లోని డైరీ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డిన్‌గా నియమితులైన ప్రొఫెసర్ జి.గంగరాజును ఓబిసి విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నాగేశ్వర రావు మాట్లాడుతూ కళాశాల మరింత అభివృద్ధికై అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిలు ప్రొఫెసర్ జి గంగరాజు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాయలసీమ అధ్యక్షులు ఉత్తరాది విజయ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్, యూనివర్సిటీ అధ్యక్షులు డాన్ ఏజ్రా, కర్నూలు జిల్లా అధ్యక్షులు సురేష్, ముస్తఫా,గిరి ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల దాహం తీర్చిన విప్ థామస్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు మండలం నెల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ పర్యటించారు. ఆయనకు విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందిస్తూ నూతన బోరు మంజూరు చేశారు. నేడు టిడిపి జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన బోరు ను వేశారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ కు మరియు కూటమి నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య యాదవ్, స్కూల్ కమిటీ చైర్పర్సన్ భువనేశ్వరి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు సుబరత్నమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ఉపసర్పంచ్ వెంకటపతి రెడ్డి, త్యాగరాజుల రెడ్డి, తుకారం రెడ్డి జయరాం రెడ్డి మునికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సిడిపిఓ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్కెవిబి పేటలోని అంగన్వాడి పాఠశాలలో సిడిపిఓ శోభారాణి సూపర్వైజర్ రోజా రమణి, అంగన్వాడి పాఠశాలలో రికార్డులు పరిశీలించి సంతృప్తి ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయు రాలు కళ, సహాయకురాలు దీప, మహిళా పోలీస్ రాజేశ్వరి స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వడమాల పేట 'బాక్సర్లు' రాష్ట్రస్థాయికి




**పుత్తూరు, మేజర్‌న్యూస్:** 13వ తేదీ శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుచానూరు వేదికగా ఉమ్మడి చిత్తూరు జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో బాక్సింగ్ అండర్ 14 17 19 బాల బాలికల జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీ డాక్టర్ బాబు మరియు తిరుపతి జిల్లా సెక్రటరీలు కిషోర్ కుమార్ మరియు భార్గవి దేవి పర్యవేక్షించారు. ఈ ఎంపిక పోటీలకు హాజరైన వడమాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ 14 కేటగిరిలో తనుష్ 8వ తరగతి 30 కిలోల విభాగంలో, వినయ్ కుమార్ 9వ తరగతి 46 కిలోల విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు అక్టోబర్ మొదటి వారంలో విజయనగరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కరుణానవనీతం మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని కోరారు.

## కుప్పం ప్రాంత ప్రజలకు త్వరలో ఆధునిక సౌకర్యాలతో కూడిన బస్ స్టాండ్ నిర్మాణం

**- ప్రజలకు నాణ్యమైన రవాణా సేవలు అందించడమే ఏపీఎస్ఆర్టీసీ ప్రధాన లక్ష్యం**
**- శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భారం తగ్గడమే కాకుండా,సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణం**
**- కుప్పం ప్రాంత ప్రజలకు మెరుగైన బస్సు సౌకర్యాలు అందించడానికి తగిన చర్యలు : ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్.మునిరత్నం సోమవారం కుప్పం ఆర్టీసీ డిపోను సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో కార్యకలాపాలు,బస్సుల నిర్వహణ, సిబ్బంది సమస్యలు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ డిపోలో ఉన్న లోటుపాట్లను వెంటనే గుర్తించి పరిష్కరించాలని, సమయపాలన, బస్సుల శుభ్రత, ప్రయాణికుల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రజలకు నాణ్యమైన రవాణా సేవలు అందించడం ఏపీఎస్ఆర్టీసీ యొక్క ప్రధాన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "శ్రీ శక్తి ఉచిత బస్ సేవ" పథకం అమలు పరిస్థితిపై కూడా ఆయన సమీక్ష జరిపారు. ఈ పథకం మహిళల రవాణా సౌకర్యానికి ఎంతో ఉపయుక్తమని పేర్కొంటూ మహిళలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకాన్ని వినియోగించుకునేలా అధికారులు, సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు మహిళల రాకపోకలు మరింత సులభతరం కావడానికి బస్సుల సంఖ్యను, ఫ్రీక్వెన్సీని అవసరమైతే పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో ప్రారంభమయ్యే కొత్త ఆర్టీసీ బస్ స్టాండ్ కుప్పం ప్రజలకు దీర్ఘకాలిక రవాణా సౌకర్యాలను అందిస్తుంది" అని వైస్ చైర్మన్ అన్నారు. సమావేశంలో కుప్పం డిపో మేనేజర్ టి.కే.స్వామి అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లకు కొత్త "ఈపోస్ "యంత్రాలు పంపిణీ

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్య పాలెం, సత్యవేడు, బుచ్చినాయుడుకండ్రిగ మండలాలకు సంబంధించిన రేషన్ డీలర్లకు కొత్త ఈపోస్ (ఎలక్ట్రానిక్ ప్రజా పంపిణీ వ్యవస్థ) యంత్రాలను రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో రెవిన్యూ డిటి వెంకటేశ్వర్ పలువురు రేషన్ డీలర్లకు ఈపోస్ యంత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిటి వెంకటేశ్వర్ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు పాత ఈపోస్ యంత్రాలను వెనక్కి తీసుకొని కొత్తవి ఇస్తున్నామన్నారు. పాత ఈపోస్ యంత్రాలు తరచూ మరమ్మతులకు గురికావడంతో ప్రభుత్వం కొత్త యంత్రాలను కేటాయించినట్టు ఆయన గుర్తు చేశారు. సత్యవేడు మండలంలో 55 మంది డీలర్లకు, వరదయ్యపాలెం 43 మందికి, బుచ్చినాయుడు కండ్రిగ 28 మందికి ఈపోస్ యంత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ఒక్కో ఈపోస్ యంత్రం ధర 35 వేల రూపాయలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండలాధ్యక్షుడు సునీల్ జైన్, పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు. ఒక్కో ఈపోస్ యంత్రం ధర రూ.35 వేలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండలాధ్యక్షుడు సునీల్ జైన్, పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



## విమానాశ్రయం చేరుకున్న మారిషెస్ దేశ ప్రధాని



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న మారిషెస్ దేశ ప్రధాని నవీన్ చంద్ర రామ్గోళం. వీరికి రేణిగుంట విమానాశ్రయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎండోమెంట్ కమీషనర్ హరి జవహర్ లాల్, అనంతపురం డి ఐ జి షిమోసి బాజ్పేయి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరారు.

## టీటీడీలో ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో గత 15 ఏళ్లుగా ఖాళీగా ఉన్నటువంటి ఎస్సీ ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ బాణావత్ మునీంద్ర నాయక్ టిటిడి ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన మీడియా సమావేశంలో సరస్వతమ్మతో కలిసి ఆయన మాట్లాడుతూ..టీటీడీలు వివిధ శాఖల్లో రిటైర్డ్ అయిన ఉద్యోగాలలో దాదాపు 40 శాతం ఉద్యోగాలను భర్తీ చేయాలని, ముఖ్యంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని స్థానికులకు 70 శాతం ఉద్యోగ భర్తీలో అవకాశం ఇవ్వాలని కోరారు. టిటిడి ఆధ్వర్యంలో గిరిజన తండాలలో కాలనీలలో హిందూ ధర్మ ప్రచారం కోసం గిరిజన గోవిందం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. విద్యాసంస్థల్లో ఉచిత విద్య కోసం కాలేజీ సీట్లు అలాగే హాస్టల్ సీట్లను పెంచి పేద విద్యార్థులను ఆదుకోవాలని అన్నారు. అనంతరం సరస్వతమ్మ మాట్లాడుతూ..తిరుపతి కేంద్రంగా ప్రత్యేక ఐటిడిఏ (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ) ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య విద్య ఉద్యోగ పరంగా గిరిజనులను అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.




## ఎస్పీ సుబ్బరాయుడు ను కలిసిన టిడిపి నేతలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుబ్బరాయుడును రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ, ఆ పార్టీ నాయకులు సోమవారం ఎస్పీ కార్యాలయంలో కలసి అభినందనలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, తెలుగు యువత రాష్ట్ర నేత పెరుమాళ్ మధు, టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ ఆర్ ముని రామయ్య, మన్నూరు జయకుమార్, విశ్వనాథం ప్రమోద్ రజిని అనిత సూర్యకుమారిలో ఉన్నారు.



## ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ, స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ అకాడమిక్ ప్రోగ్రాం పరిధిలో "క్వాంటం కంప్యూటింగ్, టెక్నాలజీలో తాజా అభివృద్ధి"పై ఏడు రోజులు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా విసి ప్రొఫెసర్ వి.ఉమ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఏపీ ప్రభుత్వం అమరావతిలో "క్వాంటం వాలీ" స్థాపనకు సంబంధించిన వ్యూహాత్మక కార్యక్రమాలను వివరించారు. ఈ "క్వాంటం వాలీ" పరిశోధన ఆవిష్కరణలకు ఒక ప్రముఖ కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సీనియర్ సైంటిస్ట్, నేషనల్ అట్మాస్ఫెరిక్ రిసర్చ్ ల్యాబొరేటరీ డాక్టర్ వై.భవాని కుమార్ హాజరై క్వాంటం టెక్నాలజీస్‌లో తాజా అభివృద్ధులు క్వాంటం ప్రోగ్రామింగ్ ప్రాక్టికల్ అంశాలపై ఆయన విలువైన పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజని, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ పీ.మల్లికార్జున, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పీ.వెంకట కృష్ణ, కంప్యూటర్ సైన్స్ విభాగం, కో-కోఆర్డినేటర్ వి.సరిత, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగపు అధిపతి, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ, కార్యక్రమణ నిర్వహణ సభ్యులు, దేశ నలుమూలల నుండి అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

### రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

## కట్టడి చేయలేకపోతున్న రెవెన్యూ అధికారులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా రాజకీయ నాయకులకు కాసులు వర్షం కురిపిస్తున్నది. ఏర్పేడు మండలం, తొట్టంబేడు మండలం, శ్రీకాళహస్తి పట్టణం, శ్రీకాళహస్తి రూరల్ మండలం లలో రేషన్ బియ్యాన్ని సేకరించి ఇతర ప్రాంతాలకు తరలించి లక్షల రూపాయల సంపాదిస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణం వైయస్సార్ పార్టీ కార్యకర్తలు రేషన్ బియ్యాన్ని సేకరించి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర జిల్లాలకు సాగనంపి లక్షలు రూపాయలు సంపాదిస్తున్నారు. రేషన్ లబ్ధిదారులు దగ్గరకు వెళ్లి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు విక్రియాలు జరుపుతున్నారు. పిచ్చాటూరు, నాగలాపురం, సత్యవేడు, తడ, వరదయ్య పాళెం, సూళ్లూరుపేట, నాయుడుపేట తదితర ప్రాంతాల్లో సేకరించిన బియ్యాన్ని దొరవారిసత్రం గోదాంలలో నిల్వ వుంచి అక్కడి నుండి తరలిస్తున్నారు. ఈ దందాలో శ్రీకాళహస్తి పట్టణం మణి, బాలాజీలు అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి రేషన్ బియ్యం తరలిస్తున్న వారిని పట్టుకుని నిరుపేదలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న మారిషస్ ప్రధాని

**తిరుమల, మేజర్‌న్యూస్:** మారిషస్ ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రామ్గూలం సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ స్వాగతంపలికి దర్శనఏర్పాట్లు చేశారు. ధ్వజ స్తంభానికి నమస్కరించిన అనంతరం ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా టీటీడీ ఛైర్మన్, ఈఓలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివాకర్‌రెడ్డి, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## టీటీడీ విజిలెన్స్, పోలీసు అధికారులతో
# అదనపు ఈఓ సమావేశం

**తిరుమల, మేజర్‌న్యూస్:**

సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ , తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి టీటీడీ విజిలెన్స్, పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భక్తుల భద్రత, రవాణా, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్మెంట్ అంశాలపై విస్తృతంగా చర్చించారు. అదనపు ఈఓ మీడియాతో బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలియజేశారు.భక్తుల సౌకర్యార్థం ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా రోజుకు 435 బస్సులు నడుస్తున్నాయని, దీని ద్వారా రోజుకు సుమారు 1.60 లక్షల మంది భక్తులకు పికప్, డ్రాప్ సౌకర్యం కల్పించవచ్చని చెప్పారు. తిరుపతిలోని 23 పార్కింగ్ ప్రదేశాలను వాహనాల పార్కింగ్ కోసం సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో 1.85 లక్షల నుండి 2 లక్షల వరకు భక్తులు కూర్చునే సదుపాయం ఉందని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వాహన సేవలను తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 4200 మంది పోలీసులు, 1500 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సిస్టమ్ ద్వారా క్రౌడ్ మూవ్‌మెంట్, రద్దీ పాయింట్లను రియల్‌టైమ్ మానిటరింగ్ చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ముఖ్యమంత్రి, రాజ్యాంగ పరమైన అధినేతలు, వీఐపీల రాకపోకలకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుదారి పట్టించే ప్రచారాన్ని వెంటనే కౌంటర్ చేసేందుకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. వీలైనంత వరకు సురక్షితమైన పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సేవలను వినియోగించు కోవాలని అదనపు ఈఓ భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌కు ఘన స్వాగతం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు తిరుమలలోని విధాత నిలయం (రచన) విశ్రాంతి గృహం వద్ద టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. గవర్నర్‌కు పోలీసులు గౌరవ వందనం అందించారు.కాగా రేపు ఉదయం రాష్ట్ర గవర్నర్ శ్రీవారిని దర్శించుకోనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్ అఫిషియో సెక్రటరీ (దేవాదాయ శాఖ) డా.హరి జవహర్‌లాల్, టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కాణిపాకంలో కన్నుల పండువగా పూలంగి సేవ



**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో వైభవంగా జరుగుతున్న స్వామివారి ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా సోమవారం కన్నులు పండువగా పూలంగి సేవపై సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామి వారు ఊరేగుతూ భక్తులను అలరించాయి. ఈకార్యక్రమానికి ఇందులో పూలంగిసేవ ఆలయవరుస ఉభయదార్లు వేలూరుకి చెందిన రాజమాన్యక్యం నాయుడు అండ్ సన్స్, కాణిపాకం గ్రామనికి చెందిన రాధాకృష్ణన్ ఉభయదార్లుగా వ్యవహరించారు. అదేవిధంగా సోమవారం ఉదయం వేకువజామున 4 గంటలకు స్వామి వారి మూలవిరాట్‌కు వివిధరకాల పరిమిళ సుగంధద్రవ్యాలతో అభిషేకం, చందన అలంకరణ సేవ నిర్వహించారు.అలాగే వివిధరకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి స్వామివారికి వేదపండితులచే మంత్ర ఘోష నడుమా దూపదీప నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధాన ఆలయంతో పాటు గర్భాలయం, అంతరాలయం, అర్ధమండపం, అనివేటి మండపం, శుభధ మండపం, స్వామివారి బంగారు ధ్వజ స్థంభంలను వివిధ రకాల పరిమిళ పుష్పాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో, అరటి బొద్దెలు,మామిడి తోరణాలతో, వివిధరకాల పరిమిళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం 108 పాలకళాశాలతో అభిషేకం నిర్వహించారు. తరువాత సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయకస్వామి వారిని వివిధరకాల పరిమిళ విదేశ పుష్పాలతో రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన పూలంగిసేవపై ఉంచి కాణిపాకం గ్రామ మాడ వీధుల గుండా మంగళ వాయిద్యాలు చక్కభజనలు ,కోలాటాలు, విచిత్ర వేశాలు, వివి రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ అత్యంత వైభవంగా ఊరేగించారు. ఆలయంలో ఉదయం నుంచే, నృత్య ప్రదర్శనలు నడుమా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఆలయ ఎఈఓలు రవీంద్రబాబు, ఎస్వీ కృష్ణారెడ్డి, హరి మాధవ రెడ్డి, ప్రసాద్, ధనపాల్, సూపరింటెండెంట్లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు, చిట్టిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు, ఎన్.సోమశేఖర్, సహాయక అర్చకులు, ధర్మేశ్వర్ గురుకుల్, గణేష్ గురుకుల్, శ్రీనివాసఆచార్యులు, బాలసుబ్రమణ్యం, శివకుమార్, ఉన్నికృష్ణ, రవిలతో పాటు వేదపండితులు, ఆలయ అధికారులు, సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు, ఉభయదార్లు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడి

**చిత్తూరు బ్యూరో/ చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా 68వ నూతన ఎస్పీగా తుషార్ డూడి సోమవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎస్పీల బదిలీల భాగంగా చిత్తూరు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించిన మణికంఠ చందోలు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ప్రభుత్వం తుషార్ డూడిని జిల్లా నూతన ఎస్పీగా నియమించింది. ఈ మేరకు సోమవారం ఆయన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. తుషార్ డూడి ప్రస్తుతం బాపట్ల జిల్లా ఎస్పీగా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా చిత్తూరు జిల్లా ఎస్పీగా రావడం జరిగింది. అలాగే 2018 ఐపీఎస్ బ్యాచ్కు చెందిన ఆయన గతంలో గ్రేహౌండ్ విభాగంలో అసాల్ట్ కమాండెంట్‌గా చింతపల్లి అదనపు ఎస్పీగా అల్లూరి సీతారామరాజు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌గా విధులు నిర్వహించడంతో పాటు కడప జిల్లా ,గుంటూరు అర్బన్, గుంటూరు ఎస్పీగా విధులు నిర్వహించారు.



ఎస్పీగా బాధ్యతల స్వీకరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లా అయిన చిత్తూరు జిల్లాలో జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం ఒక సవాలుగా స్వీకరిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాలకు తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిత్తూరు జిల్లాలో నేరాల అదుపుకు కృషి చేస్తానని, జిల్లాలో మారక ద్రవ్యాల నిర్మూలనకు, గంజావిక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చొరవ చూపుతానన్నారు. అలాగే మహిళలు,బాలికల సంరక్షణ ధ్యేయంగా దానిని మొదటి కర్తవ్యం భావించి విధులు నిర్వహిస్తానన్నారు. పోలీసుశాఖ విధులలో వృత్తి నైపుణ్యతను పెంపొందించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తానన్నారు. అలాగే ప్రజల పట్ల పోలీసులపై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచుతూ ప్రజలకు దగ్గరయ్యే విధంగా చూస్తానని తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలపరిచి పోలీసుశాఖ పనితీరును ఇమిడింప చేస్తానన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణలో భాగంగా అధునాతన సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి నేరాల అదుపుకు ప్రత్యేక చర్యలు చేపడతానని అన్నారు. చిత్తూరు జిల్లా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దులో ఉండడంతో ఇక్కడి విధులు పటిష్టంగా ఉండాలని అందుకోసం చేపట్టవలసిన ప్రతి చర్యను పక్కాగా చేపట్టి తన విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా నూతన ఎస్పీ తుషార్ డ్యూడి పేర్కొన్నారు. అనంతరం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను జిల్లా అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మర్యాదగా కలిసి పుష్పగుచ్ఛాలను అందించి తమ అభినందనలు తెలియజేశారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## గాలికుంటు వ్యాధికి వ్యాక్సిన్



**గూడూరు, మేజర్‌న్యూస్:** వర్షాకాలంలో పశువులకు ప్రధాన సమస్యగా మారి పాడి పరిశ్రమ కుంటుపడే ప్రమాదం ఉందని దాని నివారణకు గాలి కుంటు వ్యాక్సిన్ వేస్తున్నట్లు గూడూరు ప్రాంతీయ పశు వైద్యశల ఎడి సురేష్ తెలిపారు. సోమవారం వ్యాక్సిన్ వేసిన వైద్యాధికారి ఈ కార్యక్రమం అక్టోబర్ 15 వరకు కొనసాగుతుందని ప్రతి రైతు తమ పశువులకు వ్యాక్సిన్ వేయించాలని కోరారు. వ్యాక్సిన్‌ను ఐదు నెలలు నిండిన ప్రతి పశువుకు వేయవచ్చని తెలిపారు.వ్యాక్సిన్ వేసిన అనంతరం పశువుల వివరాలు భారత్ పశుధన్ పోర్టల్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. గూడూరు ప్రాంతీయ పశు వైద్యశాల పరిధిలో అర్బన్ వార్డు1, నెల్లటూరు, కొండాగుంట, తిప్పవరప్పాడుగ్రామాలతోపాటు బాలాయపల్లి మండలంలో బాలాయపల్లి, గొట్టికాడు, అక్కసముద్రం, అరిగేపల్లి గ్రామాల్లో వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు హాయ సంచాలకులకు, పశు వైద్యులు, స్థానికి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారని పేర్కొన్నారు.

## లయన్స్ ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన పురస్కరించుకుని జాతీయ ఇంజనీర్ల దినోత్సవం పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సోమవార ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీ రాజ్ ఈఈ బి రమణయ్య మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికి అందించిన ఆణిముత్యం మోక్షగుండం అని భారతదేశమందే కాక ప్రపంచ దేశాల్లో కూడా నూతన సాంకేతికతను అందించిన గొప్ప ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగా అభివర్ణించారు. నేటి యువ ఇంజనీర్లు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ కనిపించిన వివిధ శాఖల 12 మంది ఇంజనీర్లను సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ అధ్యక్షులు అక్కన రమణయ్య అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ సమావేశ మందు రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ గిరినాథ్, డిఈఈ లు టి శ్రీనివాసులు, ఎస్ చైతన్య కుమార్, టి శ్రీనివాసులు రెడ్డి, ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్ పి. ఆర్. గిరినాథ్, ఎలక్ట్రిసిటీ చిల్లకూరు అసిస్టెంట్ ఇంజనీర్ బి. శేషాద్రి, రిటైర్డ్ ఏఈ బీ శీనయ్య, ఇలియాజ్ అహ్మద్, లయన్స్ క్లబ్ ప్రముఖులు షేక్ రియాజ్ అహ్మద్, మల్లెమాల మురళి రెడ్డి, వాకాటి రామ్మోహన్, జగదీష్, శివయ్య, సెక్రటరీ రవిచంద్ర, ట్రెజరర్ వీరేంద్రనాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ సత్తార్ హుస్సేన్, పెద్ద సంఖ్యలో ఇంజనీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ మెంబర్స్ ఎన్ రామచంద్రయ్య రిటైర్డ్ డి ఈ డి కృష్ణ బాబు సౌజన్యంతో నిర్వహించడం జరిగినది.

## కార్వేటినగరం మండలం తిరుపతి జిల్లాలో చేర్పించాలని ఆర్డీవోకి వినతి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గౌతమ్ రాజు ఆర్డీవో కార్యాలయంలో అనుపమ వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్వేటినగరం డిప్యూటీ తహసిల్దార్ లోకేష్ యాదవ్‌కు వినతి పత్రం సమర్పించారు.

## కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలి

**- రెండు జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రం అందించిన అఖిలపక్ష నేతలు**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం తహశీల్దార్, నగరి రెవెన్యూ డివిజన్ అధికారికి, తిరుపతి, చిత్తూరు జిల్లా కలెక్టర్ లకు అఖిలపక్ష నాయకులు వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భౌగోళికంగానూ అత్యంత దగ్గరగా ఉండడమే కాకుండా, సామాజికపరంగానూ ఆర్థిక పరంగానూ, వ్యాపార, విద్య ,ఉద్యోగ ఆరోగ్య పరంగా గత ఎన్నో దశాబ్దాలుగా కార్వేటినగరం మండలం ప్రజలు తిరుపతి పై ఆధారపడి జీవనోపాధి సాగించు చున్నారు. కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలి అనే నినాదాన్ని మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి బాదుడే బాదుడు కార్యక్రమం,08/07/2022 సమయంలో తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయంగా వారు సానుకూలంగా స్పందిస్తూ కార్వేటినగరం మరియు వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాల్లో చేరుస్తామని హామీ ఇచ్చారు. వారు ఇచ్చిన హామీ ప్రకారం కార్వేటినగరం ,వెదురుకుప్పం మండలాలను తిరుపతి జిల్లాలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష నేతలు అధికారులకు వినతి పత్రం సమర్పించారు.



## పంచాయతీ తీర్మానాలు కాదు గ్రామ సభ తీర్మానమే

**- ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్**



**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రామాల్లో అభివృద్ధి పనులకు పంచాయతీ తీర్మానాలు కాదని కేవలం గ్రామ సభ తీర్మానం తీసుకుంటే సరిపోతుందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌ఖుమార్ తెలిపారు. సోమవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులు మినహా ఏ రకమైన నిధులకైనా గ్రామ సభ తీర్మానం (పంచాయతీ కార్యదర్శి) సరి పోతుందని పేర్కొన్నారు. అధికారులు ఎవరూ పంచాయతీ సర్పంచ్ తీర్మానం అడగనవసరం లేదన్నారు. తమ నాయకులు కార్యకర్తలు లేకుండా అభివృద్ధి పనులు చేయరాదని వారి సమ్మతితోనే పనులు ప్రారంభించాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మంజూరైన మంచి నీటి పథకాలు, బోరు బావుల నిర్మాణం, మురుగు నీటి కాలువల నిర్మాణాలు ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనుల వివరాలు అడిగి తెల్సుకుంటూ నాయకులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ, డిఇలు, ఐదు మండలాల ఎఇలు నాయకులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్ల దినోత్సవ వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:** దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అపారమని, నూతన ఆవిష్కరణలతో సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపించగల శక్తి ఇంజనీర్లలోనే వుందని ప్రతిపాదిస్తూ కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్ల దినోత్సవ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జరిగిన ఈ వేడుకలో ప్రఖ్యాతుల జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ డా. బి.సి. నాగరాజ్ , వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్, సెక్రెటరీ సాగర రాజ్, ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్. బాస్కరన్ పాల్గొని అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. బి.సి. నాగరాజ్ – మాట్లాడుతూ "సర్ ఎం. విశ్వేశ్వరయ్య త్యాగాలు, కృషి, దేశాభివృద్ధికి ఆయన చేసిన నిరంతర ప్రయత్నాలు ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థికి స్ఫూర్తిదాయకం కావాలి. విజ్ఞానం, శ్రద్ధ, అంకితభావమే విజయం సాధించడానికి మూలాధారాలు" అని పేర్కొన్నారు. డా.ఎన్.సునీల్ రాజ్ మాట్లాడుతూ "ఈ తరానికి అత్యవసరం ఆవిష్కరణా దృక్పథం. ప్రతీ విద్యార్థి పరిశోధన, ప్రాజెక్టులు, స్టార్టప్‌ల వైపు అడుగులు వేస్తే సమాజానికి ఉపయోగకరమైన పరిష్కారాలు లభిస్తాయి" అన్నారు.డా. ఎస్. సుధాకర్ బాబు మాట్లాడుతూ "కళాశాల అధ్యాపకుల నిరంతర కృషి వల్లే విద్యార్థులు జాతీయ స్థాయిలో గౌరవప్రద ఫలితాలు సాధిస్తున్నారు. అధ్యాపకులు పరిశోధనలో మరింత ముందుకు సాగి, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలి" అని అభిలాషించారు. కళాశాల యాజమాన్యం విశిష్ట బోధన, శాస్త్రీయ పత్రాలు, పేటెంట్లు, ఆర్ డి రంగంలో సాధించిన విజయాలకు గుర్తింపుగా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఇంజనీర్స్ దినోత్సవం సందర్భంగా కుప్పం ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం విద్యా, పరిశోధన రంగాలలో ప్రతిభ కనబరిచిన అధ్యాపకులను రూ.2 లక్షల విలువైన నగదు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు మరియు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్, డి డైరెక్టర్ డా.కోదండరామయ్య అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.



## కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా మెగా డీఎస్సీ

**- మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం, మేజర్ న్యూస్:** యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో, మెగా డీఎస్సీ నిర్వహించాం.పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించాం, ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్య రంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతాం అని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డాం.యువత బాగు పడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించాడు, అవన్నీ తట్టుకుని "మెగా డీఎస్సీ" ప్రక్రియను పూర్తి చేసిన ఘనత లోకేష్ గారికి దక్కుతుంది.విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు... స్టూడెంట్ టీచర్ రేషియో కి సరిపడా ఉపాధ్యాయులు ఉంటేనే విద్యారంగ ముఖచిత్రం మార్పగలిగేది అని నమ్మిన విద్యావంతుడు లోకేష్ నాయకత్వంలో యువత కల నిజమైంది అంటూ ప్రభుత్వ విద్యలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14 నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తూ బదులకు నూతన వెలుగులు తెస్తున్న నారా లోకేష్ అని ఆయన అన్నారు.రాష్ట్ర చరిత్రలో అతిపెద్ద పారదర్శక నియామక ప్రక్రియ మెగా డీఎస్సీ–2025లో 15,941 మంది అభ్యర్థులు ఎంపిక కాగా, వీరిలో 7,955 మంది (49.9%) మహిళలు, 7,986 మంది (50.1%) పురుషులు ఉన్నారు. మహిళలు దాదాపు 50% సాధించడం గర్వకారణం అన్నారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**




**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని నిధులను ఇతర అవసరాలకు మళ్లించి వాడుకుంటున్నారని సిపిఐ నాయకులు ఎద్దేవా చేశారు. సోమవారం ఉదయం కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని 40 వేలకు పైగా రాష్ట్రంలో పెండింగ్ క్లైములు పరిష్కారానికి నోచుకోకుండా ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్దరించాలని తెలిపారు. పెండింగ్ క్లైములు ను వెంటనే పరిష్కరించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రమాదాలలో కార్మికులు అంగవైకల్యం చెందారని కొంతమంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు వెంటనే తక్షణమే అందివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మీరా భాయ్ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, సునీల్, వెంకటయ్య , మస్తాన్, రవీంద్ర, దస్తాగిరి, జిలానీ, బాల, పురుషోత్తం, మణి, వెంకటేష్, కరిముల్లా, మా భాషా, చిన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఏకాంతసేవతో ముగిసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లాంలోని వళ్ళీ,దేవసేనా సమేత స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి నిర్వహించిన ఏకాంత సేవతో ముగిశాయి. ఈనెల 2వ తేదీ నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలను 14 రోజులు పాటు ఆలయ కమిటీ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ స్వామి,అమ్మవార్ల మూలవిరాట్లకు, ఉత్సవమూర్తులకు, ప్రత్యేక అలంకరణలు అభిషేకాలు, పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలలో తమిళనాడు,కర్ణాటక,తెలంగాణ,ఆంధ్ర పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ అంతర్భాగంలో, పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల పుష్పాలు, విద్యుత్ దీపాలంకరణలతో ఆలయాన్ని శోభాయమానంగా ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఆదివారం సాయంత్రం ఉంజల్ సేవ, రాత్రి ఏకాంత సేవతో వళ్ళీ, దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు వసతులు ఏర్పాటు చేసి, తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.బ్రహ్మోత్సవాలకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్,మండల ప్రజా ప్రతినిధులు,అధికారులు, పోలీసులు,పార్టీలకతీతంగా విచ్చేసిన నాయకులకు,స్థానికులకు,పెద్దలకు, స్వామి సేవకులకు ఆలయ కమిటీ చైర్మన్ మునిశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.అంతఃకరణ శుద్ధితో, అందరి సహకారంతో ఆలయ పవిత్రతను కాపాడి,మరింత అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు తనవంతుగా అంకితభావంతో పనిచేస్తానని కూడా ఈ సందర్భంగా కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి మేజర్ న్యూస్ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు పంపిణీ

**గూడూరు, మేజర్ న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 21 లక్షల 38 వేల 606 రూపాయుల- 33 చెక్కులను ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పంపిణీ చేశారు. గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం



సునీల్ కుమార్ ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విశ్వేశ్వరయ్య దేశ నిర్మాణంలో విశేష కృషి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నీటిపారుదల, వరద నియంత్రణ, దేశ నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడు మోక్షగండం విశ్వేశ్వరయ్య అని రిటైర్డ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి హరి ప్రసాద్, రిటైర్డ్ సూపరిండెండింగ్ ఇంజినీర్ ఎం శంకర్ నారాయణ అన్నారు. అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఇంజనీర్ల దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ డా.నధముని రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులతో కలిసి విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు విశ్వేశ్వరయ్య దేశ నిర్మాణంలో చేసిన విశేష కృషిని ఆధునిక ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబిస్తూ ఇంజినీరింగ్ మోడల్ ఎక్స్పోలు, ఆర్కిటెక్చర్ ఆర్ట్ ప్రదర్శనలు, పోస్టర్ ప్రెజెంటేషన్లు, టెక్నికల్ క్విజ్‌లు నిర్వహించారు. ఈ ప్రదర్శనలు యువ ఇంజినీర్లలో సృజనాత్మకత, ఆవిష్కరణకు స్ఫూర్తిగా నిలిచాయి అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. భవిష్యత్తులో ఇంజినీరింగ్ రంగంలో సృజనాత్మకత, ఉత్తమ సంస్కృతిని పెంచేందుకు అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు.




# మునిసిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

**- నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపికా**

**-మున్సిపాలిటీ స్థలాన్ని చైనా బజార్, కాటన్ బజార్ కు అద్దె రూపంలో కేటాయించడం సరికాదు**

**-ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి వదిలేస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు**

**-పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ప్రైవేట్ ఏజెన్సీ వారు ఇష్టానుసారంగా గ్యాస్ పైపులైనట్ల కోసం తవ్వి రహదారులను గుంతల మయంగా మార్చారు**

**- వారిపై కేసులో నమోదు చేసేలా అధికారులు దృష్టి సారించాలి**

**-రభసభసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం**

**నాయుడు పేట,మేజర్ న్యూస్:** నాయుడుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, పాలకవర్గ ప్ర జాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని నాయుడుపేట మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక అన్నారు. నాయుడుపేటలోని అంబేద్కర్ భవనంలో చైర్ పర్సన్ దీపిక అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలకమైన అంశాలపై చర్చించారు. ముందుగా 16 అంశాలతో కూడిన అజెండాను సభ్యుల ముందు ఉంచారు. వీటిలో 14 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. అదేవిధంగా టేబుల్ అజెండాలో పొందుపరిచిన నాలుగు అంశాలకు కూడా కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలియజేశారు. సమావేశంలో పలువురు సభ్యులు మున్సిపాలిటీలో ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి వదిలేస్తున్న గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ కటకం దీపిక దృష్టికి తీసుకువచ్చారు. రోడ్లపై తవ్వకాలు జరిపిన తర్వాత సరిగ్గా మూసివేయకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉందని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. మొత్తం మీద పట్టణాభివృద్ధికి సంబంధించిన చాలా కీలకమైన అంశాలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

**-మున్సిపాలిటీ స్థలాలుదారాదత్తంచేయడామా**

**:మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లులి**

మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలను దారాదత్తం చేయడం ఏమిటని పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. సోమవారం అంబేద్కర్ భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక అధ్యక్షతన మేనేజర్ ఉరుకుందమ్మ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ముందుగా అజెండాలో పొందుపరిచిన అంశాలను కౌన్సిల్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న మున్సిపాలిటీ స్థలాన్ని చైనా బజార్, కాటన్ బజార్ కు అద్దె రూపంలో కేటాయించడం సరికాదన్నారు. ఈ స్థలంలో మున్సిపాలిటీ షాపింగ్ కాంప్లెక్స్ ను నిర్మించాలన్నారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ప్రైవేట్ ఏజెన్సీ వారు ఇష్టానుసారంగా గ్యాస్ పైపులైనట్ల కోసం తవ్వి రహదారులను గుంతల మయంగా మార్చారన్నారు. వీటి వలన ప్రజలు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని వీరిపై చర్యలు తీసుకోవడంతో పాటు కేసులో నమోదు చేసేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, ఏఈ చంద్రమోహన్, ఆర్ఐ ఖాసీం, కౌన్సిలర్లు ధారా రవి, పాపారెడ్డి చంద్రారెడ్డి, కొండూరు రామకృష్ణరాజు, షబ్బీర్, లక్ష్మీనారాయణ రెడ్డి, అశోక్ కుమార్, చిన్న పెంచలయ్య, సాదు శాంతి, సరిత, సుమ తదితరులు పాల్గొన్నారు.





## నగరి మున్సిపాలిటీ 9వ వార్డులోని నత్తం కండ్రిగ దళిత వాడలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి

**– వీధి దీపాలు పది రోజులుగా వెలగడం లేదు. కావున వీధి దీపాలు బాగు చేయండి**



**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీలో ఉన్న 9వ వార్డులోనే నత్తం కండ్రిగ దళితవాడలో సమస్యలను పరిష్కరించాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు భాష అధ్యక్షతన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితవాడలో డ్రైనేజీ కాలువలు, ప్రధాన వీధిలో పూర్తిగా లేనందున మురుగు నీరు అంతా నిల్వ ఉండటం వలన దోమలు ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కావున డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని లైట్లు వీధి దీపాలు పూర్తిగా వెలగడం లేదు అందువలన రాత్రి సమయంలో బయటికి రావాలన్నా పిల్లలు మహిళలు చీకటిలో భయపడుతున్నారు కావున వీధి దీపాలు వెలిగించాలని కోరడం జరిగింది. అనంతరం మున్సిపాలిటీ అన్ని వార్డులలో దోమలు ఎక్కువ అయినందున దోమలు మందు ఉపయోగించి దోమలను అరికట్టాలని అదేవిధంగా దోమల బారి నుంచి ప్రజలను కాపాడాలని సిపిఐ పార్టీగా కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రత్యక్షంగా పరిశీలించి డ్రైనేజీ సమస్యను వీధిలైట్లను సంబంధించిన వారితో మాట్లాడి లైట్లు వేస్తామని దోమలు మందు పిచికారి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పతా నాయకులు భాషా 9 వ వార్డు అధ్యక్షులు మహేంద్ర నాయకులు మత్తు నాగురు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అభివృద్ధి పై చర్చకు రండి : తీగల చంద్రశేఖర్ రావ్

**గూడూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ నాయకులకు దమ్మెంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పై మాట్లాడాలని జనసేన పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావ్ అన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుతో పాటుగా అభివృద్ధి సమాంతరంగా జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేక వైసీపీ నాయకులు కులాల మధ్య చిచ్చులు పెట్టి పబ్బం గడుపుకోవాలంటే అది కుదరని పని అని అన్నారు. వైసీపీ అరాచకాలు నేటికి మరచిపోలేని స్థితిలో ప్రజలు ఉన్నారని తెలిపారు. నోటి దూలతో అవాకులు చవాకులు పేలుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తున్న వైసీపీ నాయకులు తమ పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వంలో అన్ని కులాలు,అన్ని వర్గాలవారికి న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో వైసీపీ నాయకులు చేసిన దాడుల పై చట్ట పరంగా చర్యలు తీసుకంటే వాటిని తప్పు పడుతూ కూటమి ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు, కూటమి ప్రభుత్వానికి ఆపాదించడం తగదన్నారు. వైసీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పై సైద్ధాంతిక చర్చకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో %రాజ% మోహన్, గూడూరు, చిల్లకూరు, కోట మండల జనసేన నాయకులు నాగార్జున మనోజ్, కార్తీక్, మధు, సాయి కిరణ్, లతీఫ్, గురుబాబు, శ్రీను, వినయ్ పాల్గొన్నారు.






స్వచ్ఛత అంటే ఇదేనా అనే వార్తకు

# స్పందించిన అధికారులు

సూర్య ఎఫెక్ట్

**వి.కోట, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట స్పందించిన వి.కోట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పి.యన్. లక్ష్మమ్మ, వి.కోట మేజర్ గ్రామ పంచాయతీలో గంగమ్మ ఏరు,కట్టు కాలువ మురుగ నుండి కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయిన విషయం 10 వ తేదీ సూర్య దినపత్రికలో వచ్చిన విషయము అందరికీ తెలిసిందే గతంలో ఉన్న వి.కోట పంచాయితీ ఇ ఓ శ్రీనాథ్ రెడ్డి సిబ్బందితో పారిశుధ్యం కార్మికులతో దురుసుగా ప్రవర్తించడం తో పాటు సమయానికి కార్యాలయానికి రాకుండా పంచాయతీ కార్మికులకు సూచనలు సలహాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడంతో ఉద్యోగాన్ని దుర్వినియోగం చేసి వి.కోట పట్టణంలో పలచోట్ల కట్టు కాలువలో, గంగమ్మ ఏరులో చెత్త పేరుకుపోయిన విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడు కొత్తగా వచ్చిన ఇఓ ,సర్పంచ్ సమావేశమై సర్పంచ్ చరవతో కట్టు కాలువ,గంగమ్మ ఏరు జెసిబిల సహాయంతో శుభ్రం చేసే పనులు నిమగ్నమయ్యారు.వి.కోట పట్టణంలో అన్ని ప్రాంతాల్లో చెత్త కనబడకుండా నిరంతరం పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. అన్నిచోట్ల బ్లీచింగ్ పౌడర్ వేయడం, మురుగు కాలువలు శుభ్రపరచడం,రోడ్లకు ఇరువైపులా చెత్తా చెదారం లేకుండా శుభ్రపరచడం, అన్ని పనులు సర్పంచ్ లక్ష్మమ్మ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఇఓ నరేష్ సూర్య దినపత్రిక తో మాట్లాడుతూ పట్ట ణ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ప్రాంతాలను పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.





## మారిషష్ ప్రధానిని కలిసిన డాక్టర్ హరిప్రసాద్

**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతి పర్యటనకు విచ్చేసిన మారిషస్ ప్రధానమంత్రి నవీన్ చంద్ర రామ్ గులాం ను రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రపురం రోడ్డులోని జైన్ దేవస్థానంలో ఆధ్యాత్మిక గురువు సిద్ధగురు సిద్ధేశ్వర బ్రహ్మర్షి గురుదేవులను కలిసి హరి ప్రసాద్ ఆశీర్వాదం తీసుకున్నారు.



## మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి సన్మానం



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** జమ్ముల్ల శ్రీనివాస్ యాదవ్ ఏర్పేడు ఎంపీపీగా బాధ్యతలు మొట్ట మొదటిసారిగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభలు బియ్యపు మధుసూదన్ రెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం వైసిపి నాయకులు ఐతేపల్లి గురునాధం, కేశవరెడ్డి, ధనుష్, జ్ఞాన ప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు.

# మారిషస్ ప్రధాని గురూజీ ఆశ్రమానికి రావడం సంతోషం

## మారిషస్ ప్రధానిగా నవీన్ చంద్ర నాలుగోసారి కొనసాగుతున్నారు




**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మారిషస్ ప్రధాని నవీన్ చంద్ర రామ్ గోళంను శ్రీ బ్రహ్మర్షి గురువానంద గురూజీ ఆశీర్వదించారు. సోమవారం మారిస్ ప్రధాని తిరుపతి సమీపంలోని సి. రామాపురం గ్రామంలోని సిద్దేశ్వర ఆశ్రమానికి చేరుకున్నారు. ఆశ్రమానికి విచ్చేసిన ప్రధానికి రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిలు దుశ్శాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గురూజీ మాట్లాడుతూ మారిషస్ కు నవీన్ చంద్ర రామ్ గోళం నాలుగవసారి ప్రధానిగా ఎన్నికైయ్యారన్నారు. ఆయన తండ్రి మన దేశానికి మహాత్మా గాంధీ ఎలాగో నవీన్ చంద్ర తండ్రి కూడా మారిషస్ కు ఫాదర్ ఆఫ్ నేషన్‌గా సేవలు అందించారు. కొందరికి పదవి వల్ల గౌరవం వస్తుంది. మరికొందరి వల్ల పదవికి గౌరవం దక్కుతుంది. మారిషస్ లో మహిళా శిశు సంక్షేమం కోసం ఆశ్రమం తరపున నిధులు అందజేశారు. బ్రహ్మర్షి ఆశ్రమంలో ప్రధాని నవీన్ చంద్ సభ్యుడుగా ఉన్నారు. 10 సంవత్సరాల పాటు మారిషస్ పార్లమెంటుకు దూరంగా ఉన్న సమయంలో సిద్దేశ్వర బ్రహ్మర్షి గురుదేవ్ ను కలిశారు. గత ఏడాది సెప్టెంబర్ 15న మారిషస్ తో కలిసినప్పుడు నవంబర్ 13 లోపు ప్రధాని అవుతావని పేపర్‌లో రాశి ఇచ్చారు. గురూజీ చెప్పినట్లే జరిగిందని. అందుకు కృతజ్ఞతగా బ్రహ్మర్షి ఆశ్రమానికి వచ్చానన్నారు. ఆశ్రమాన్ని సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మర్షి ఆశ్రమ కార్య నిర్వాహకులు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏర్పేడు మండలం అభివృద్ధికి కృషి చేయండి

### కంపెనీ ప్రతి నిధులతో నాగరాజు నాయుడు భేటీ

**ఏర్పేడు, మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం డిక్సన్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పేడు మండల టిడిపి అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, భూపతి నాయుడు కలిసి చర్చించారు. ఏర్పేడు మండలం పలు పంచాయితీలకు అభివృద్ధికి సంబంధించి అభివృద్ధిలో భాగస్వామి అవ్వాలని డిక్సన్ కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో అతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి సేవలో ప్రముఖులు

**ఏర్పేడు, మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం శ్రీ ఆనంద వల్లి సమేత శ్రీ పరుశురామేశ్వర స్వామి వారి దేవస్థానంనకు విజయనగరం జిల్లా, నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నాగ మాధవి కుటుంబ సమేతంగా విచ్చేశారు. వారిని ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ కార్య నిర్వహణ అధికారి రామచంద్రారెడ్డి సంయుక్తంగా స్వాగతం పలికి, స్వామి వారి విశిష్టతను తెలియజేసి స్వామివారి ప్రత్యే క దర్శనం చేయించారు. అనంతరం వారిని స్వామివారి కండువాతో సత్కరించి వేద పండితులు చేత ఆశీర్వచనం చేయించారు. ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థిక అక్షరాస్యత సాధించాలి

## సిఆర్‌పిల శిక్షణ కార్యక్రమంలో చిత్తూరు డిఆర్‌డిఏ పిడి.శ్రీదేవి




**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వయం శాఖ సంఘాల్లోని సభ్యులందరూ ఆర్థిక అక్షరాస్యత సాధించే దిశగా ఫైనాన్షియల్ లిట్రసి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లు కృషి చేయాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. సోమవారం డిఆర్డిఏ సమావేశం మందిరంలో స్వయం సహాయక సంఘాలకు సంబంధించి ఆర్థిక అంశాలపై ఎఫ్ ఎల్ సిఆర్‌పిలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ నేటి టెక్నాలజీ యుగంలో గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయ సంఘాల సభ్యులు కూడా ఆర్థి కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా టెక్నాలజీని అందిపుచ్చుకొని తమ ఆర్థిక కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందన్నారు. ముఖ్యంగా సంఘాలు ఆర్థిక లావాదేవీలు పారదర్శ కంగా కొనసాగాలంటే కొంతవరకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. ఆన్లైన్ పేమెంట్, డిజిటల్ వ్యవస్థ, బ్యాంకింగ్ కార్యక్రమాలపై స్వయం సహాయక సంఘ సభ్యులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కొందరు సభ్యులు ఈ విధానాన్ని కొనసాగిస్తున్న నేటికీ అనేకమంది వీటిపై పరిజ్ఞానం లేకుండా పలు రకాలుగా మోసపోయే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ఇలాంటి మోసాలకు చరమగీతం పాడాలన్న ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నమన్నారు. ముఖ్యంగా ఎఫ్ఎల్‌సిఆర్‌పిలు ఈ శిక్షణ కార్యక్రమంలోని అంశాలను మండల స్థాయిలో స్వయం శాఖ సంఘ సభ్యులకు దసలవారీ గా ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా సంఘాల ఆర్థిక అభివృద్ధి ,ఆర్థిక స్వాలంబన, ఆర్థిక అక్షరాస్యత , ఇన్సూరెన్స్ సంఘాల ఆర్థిక కార్యక్రమాల నిర్వహణ వ్యక్తిగత ఆదాయ అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన తదితర అంశాలపై ఎఫ్ ఎల్ సి ఆర్ పి లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు డిపిఎంలు, ఏపీఎంలు, ఎఫ్ ఎల్ సి ఆర్ పి లు పాల్గొన్నారు.



# ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

## మోక్షగుండం సేవలు మరువలేనివి: పలువురు నేతల ఉద్ఘాటన




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** శ్రీవారిని దర్శించుకునేందుకు తిరుమల మొదట కాట్ రోడ్డు నిర్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను మరువలేనివని పలువురు నేతలు కొనియాడారు. ది అసోసియేషన్ ఆఫ్ ప్లానర్స్ అండ్ ఇంజనీర్స్ అధ్యక్షులు మట్లి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బైరాగి పట్టడలోని గంధము నేను శివయ్య భవన్లో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, తుడా సిపిఓ దేవికుమారి, మున్సిపల్ కార్పొరేషన్ డిసిపి మహబూబ్ ఖాన్, ఏసీపీలు మూర్తి మధుసూదన్, వివిధ సిమెంట్, స్టీల్ సంస్థల ప్రతినిధులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆయన అందించిన సేవలను గుర్తు చేశారు. తిరుమల మొదటి ఘాట్ రోడ్డు నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించారని, హైదరాబాద్ మూసీ నది ముంపు ప్రాంతాలకు తమ ప్రతిభతో నివారించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను కొనియాడారు. అనంతరం ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో పదిమంది ఉత్తమ మార్పులు సాధించిన విద్యార్థులకు స్కాలర్షిప్ రూపంలో నగదు బహుమతిని అందజేశారు. అలాగే టేప్ సీనియర్ సివిల్ ఇంజనీర్ డాక్టర్ ఎస్ విజయ్ భాస్కర్ ను ఘనంగా సత్కరించి జ్ఞాపక అందజేశారు. ఈ కార్యక్రమంలో టేప్ చైర్మన్ టి.వెంకటేష్ బాబు, ఫౌండర్ ప్రెసిడెంట్ టి.వెంకటరమణ, జనరల్ సెక్రటరీ బుసా షణ్ముగం, వైస్ ప్రెసిడెంట్స్ పి.నాగేశ్వరరావు, ఏ. సుధాకర్ రెడ్డి, ట్రెజరర్ డి.సందీప్, జాయింట్ సెక్రటరీలు ఆర్.శివ శంకర్ రెడ్డి, ఏం. బంగారయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏం. నరేష్, వెల్ఫేర్ సెక్రెటరీ డి. సురేష్ మరియు కార్యవర్గ సభ్యులు, బి.రఘురామిరెడ్డి, వసంతరావు, సాగర్, మణికంఠ, శ్రీనివాసులు, శ్రీనివాసు మూర్తి, శివకుమార్, కిషోర్ కుమార్, ఎం.ఎస్.శంకర్ పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి

### – కాంగ్రెస్ నేత తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో రైతులు వరి పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ నేత తలప దామోదర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దళారులు విచ్చలవిడిగా ధాన్యాన్ని సేకరించి రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. రైతులు తీవ్రమైన అప్పులు ఊబిలో కూరుకుపోతూ వారి కుటుంబాలను పణంగా పెడుతున్నారు, వెంటనే ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరారు. రైతులే దేశానికి వెన్నెముక లాంటి వారిని కానీ నేడు రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయ వ్యయం అధికమవడం అదేవిధంగా దిగుబడి రాకపోవడంతో అనేక రకాలుగా రైతులు నష్టపోతున్నారని రైతుల నష్ట నివారణ చర్యలను ప్రభుత్వం త్వరగా చేపట్టి రైతులను ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, సంతోష్, జోసెఫ్,చరణ్, అల్లావుద్దీన్, సారథి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి మాజీ మంత్రి రోజాకు లేదు

### - జనసేన పార్టీ నేత అంజూరు చక్రధర్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** జనసేనపార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ని విమర్శించే స్థాయి మాజీ మంత్రి రోజాకు లేదని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ విమర్శించారు. ఈ సందర్భంగా అంజూరు చక్రధర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలు కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. రికార్డు స్థాయిలో పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి, రైతుల సమస్యలు, గ్రామీణాభి వృద్ధి అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. మన ఊరు.. మాట మంతి.. పల్లె పండగ.. పంచాయతీ వారోత్సవాలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న పవన్ కళ్యాణ్ని రోజా ఇష్టానుసారంగా విమర్శించడం తగదన్నారు. మంత్రి పదవి చేపట్టే ముందు, తరువాత రోజా ఆస్తుల్లో వచ్చిన పెరుగుదలపై ఆమె బహిరంగ చర్చకు రావాలని సవాలు విసిరారు.




## ఆర్థిక, విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ బైక్ జాత

**నగరి మేజర్ న్యూస్** చిత్తూరు జిల్లాలో పలమనేరులో ప్రారంభమై సాయంత్రం 5.00 గంటలకు నగరి కి చేరుకుంది . నగరి నందు ఏకాంబర కుప్పం రైల్వే స్టేషన్ నుండి టవర్ క్లాక్ వరకు బైక్ జాత , టవర్ క్లాక్ వద్ద అంబేద్కర్ సర్కిల్ నుండి ఓం శక్తి గుడి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. రణభేరి ప్రచార జాత కార్యక్రమానికి నగరి డివిజన్ పరిధిలోని నగరి, విజయపురం, నింద్ర, కార్వేటినగరం ,ఎస్ఆర్పురం, వెదురుకుప్పం మండలాల నాయకులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ





**బంగారుపాలెం, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని పీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన ర్యాలీలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, సైన్సు ఉపాధ్యాయురాలు శ్రీదేవి, సోమేశ్వరి, డాక్టర్ గల్లా మాధవీలత, ఉపాధ్యాయులు గంటా మోహన్,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాల్ని నిర్వహించడం పట్ల విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించే విధంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రన్ ఉపాధ్యాయులను అభినందించారు.

## రాష్ట్ర స్థాయిలో ఎమరాల్డ్స్ విద్యార్థులు ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** వివేకానంద కేంద్ర–తెలుగు ప్రాంత్ నిర్వహించిన రీల్స్ (షార్ట్ విడియో) మేకింగ్ పోటీలలో ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు లాస్యఆనంద్, గీత పరీక్, ప్రతిభ నాయుడు శ్వేత లు అత్యంత ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచారని కళాశాల ఉపసంచాలకులు మునిరత్నం తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను కళాశాల సంచాలకులు గిరిధర్, విశ్వనాథ్ లు శుబాకాంక్షలు అభినందించి సమాజ హితమైన మరిన్ని సందేశాత్మకమైన రీల్స్ చేస్తూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ జాఫర్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మేరకు హైదరాబాద్, మెహదీపట్నంలోని పుల్లారెడ్డి డిగ్రి కలశాలలో విజేతలకు హైడ్రా కమీషనర్ రంగనాథ్ బహుమతులు అందజేసినట్లు తెలియజేశారు.



## ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి.. శోభన్ బాబు



**రామచంద్రపురం మేజర్న్యూస్**

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని డి ఆర్ డి ఏ శోభన్ బాబు అన్నారు. సోమవారం. రామాపురం గ్రామంలో గ్రామ సమాఖ్య ముందు పశుసంవర్ధక శాఖ సమన్వయంతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యొక్క కోరిక మేరకు ప్రతి ఇంటికి ఒక ఎంటర్ పెన్యూర్ గా ఎదగాలని కోరారు. పీఎం ఈజిపి పీఎం ఎస్ ఎం ఈ లోన్ల ద్వారా ప్రతి మహిళ 35 శాతం సబ్సిడీ పొందవచ్చునని తెలియజేశారు.మహిళా సంఘాల సభ్యుల ప్రకారము లోన్లు మంజూరు చేసుకుని ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కొనుగోలు చేయడంలో పశువర్ధక శాఖ అధికారులు సూచనలు సలహాలు తీసుకుని కొనుగోలు చేయడం వల్ల కలిగే లాభాలు ఉపయోగాలు తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ జయ కిషోర్ మాట్లాడుతూ ఇన్సురెన్స్ పశువుల నాణ్యత పాల ఉత్పత్తి కోసం పాటించవలసిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గురుమూర్తి, సుధాకర్, వాణి, స్వయం సహాయక సంఘా మహిళలు హాజరయ్యారు.

# సీఎంఆర్ఎఫ్ సాయం అందజేత



**బంగారుపాలెం, మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం రాగిమానుపెంట గ్రామం నందు గల ఆర్ చిన్నప్ప ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1 లక్ష 24,000/ వేల రూపాయల సహాయం పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ చేతుల మీదుగా సోమవారం అందుకోవడం జరిగింది. రాగి మనపెంట గ్రామానికి చెందిన ఆర్ చిన్నప్ప మాట్లాడుతూ, తనకు గతంలో స్ట్రోక్ రావడంతో హాస్పిటల్లో ఆపరేషన్ పొందిన తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఒక లక్ష 24 వేల రూపాయలు ప్రభుత్వం అందించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్.పి ధరణి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఎం. సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ సింగల్ విండో చైర్మన్ నాగరాజు నాయుడు, రాగి మానుపెంట యూనిట్ ఇంచార్జ్ రామినేని బాలకృష్ణ నాయుడు, పులిమడుగు రమేష్ బూత్ ఇంచార్జ్ రమేష్ రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌ని విమర్శించే స్థాయి మాజీ మంత్రి రోజాకు లేదు

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్‌న్యూస్:** జనసేనపార్టీ అధ్యక్షులు,ఉప ముఖ్య మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి మాజీ మంత్రి రోజాకు లేదని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ విమర్శించారు. అంజూరు చక్రధర్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. రికార్డు స్థాయిలో పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి, రైతుల సమస్యలు, గ్రామీణాభి వృద్ధి అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. మన ఊరు మాట మంతి పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న పవన్ కళ్యాణ్‌ని రోజా ఇష్టానుసారంగా విమర్శించడం తగదన్నారు.మంత్రి పదవి చేపట్టే ముందు, తరువాత రోజా ఆస్తుల్లో వచ్చిన పెరుగుదలపై ఆమె బహిరంగ చర్చకు రావాలని అంజూరు చక్రధర్ సవాలు విసిరారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నాయుడుపేట అర్బన్ సీఐ బాబి వాహనదారులకు సూచించారు. సోమవారం కొత్తపేట క్రాస్ రోడ్డు వద్ద నాయుడుపేట అర్బన్ సీఐ బాబి వెహికల్ చెకింగ్ నిర్వహించారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు హెల్మెట్ కొనుగోలు చేయించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకపోవడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన గుర్తు చేశారు. మన భద్రత, మన కుటుంబ సంతోషం కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, సురక్షితమైన ప్రయాణం చేయాలని సూచించారు.చాలామంది ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. తలకు తీవ్రగాయాలు పాలై సమయానికి చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనదారులకు వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేదంటే ఎంవీ నిబంధనల ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందగా, ఇద్దరు గాయపడిన సంఘటన తిరుపతి- మదనపల్లి జాతీయ రహదారిలోని రొంపిచెర్ల క్రాస్ రోడ్డు ఆదర్శ పాఠశాల వద్ద చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా, పీలేరు మండలం, ఇందిరమ్మ కాలనీకి చెందిన విజయకుమార్ (23), అతని భార్య రాజేశ్వరి (20)తో కలసి పీలేరు నుండి తిరుపతి వైపుకు వెళుతుండగా రొంపిచెర్ల మండలం, రొంపిచెర్ల గ్రామపంచాయతీ, లక్ష్మీనగర్ కాలనీకి చెందిన ఎం.ఎస్ మహమ్మద్‌గౌస్ పీర్ రొంపిచెర్ల నుంచి పీలేరుకు ద్విచక్ర వాహనంలో వెళ్లగా మార్గమధ్యంలోని ఆదర్శ పాఠశాల సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహమ్మద్‌గౌస్ పీర్ తలకు తీవ్ర గాయమైంది. అలాగే విజయ్ కుమార్, రాజేశ్వరిలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మహమ్మద్ గౌస్ పీర్ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు కలరు. సంఘటన స్థలాన్ని రొంపిచెర్ల ఎస్ఐ సుబ్బారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ చంద్రశేఖర్‌లు సందర్శించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వివాహిత మహిళ అదృశ్యంపై కేసు నమోదు

**బంగారు పాల్యం, మేజర్‌న్యూస్:** మండలంలోని మొగిలివారిపల్లి గ్రామపంచాయతీకి చెందిన బలిజపల్లి గ్రామములో కాపరు యుండు హేమచంద్ర భార్య మౌనిక వయస్సు 32 సంవత్సరాలు ఈమె ఆదివారం మధ్యాహ్నం నుండి కనిపించకుండా పోవడంతో ఈమె భర్త హేమచంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఈమెకు ఇద్దరు పిల్లలు కలరు. తెలియజేశారు.



## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించి, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని పూర్వ ఎమ్మెల్సీ, విఠపు బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) వివిధ ఉపాధ్యాయ - విద్యారంగ ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన రణభేరి ప్రచార బైక్ జాతా పలమనేరులో ప్రారంభమై చిత్తూరుకు చేరుకుంది. విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యారంగంలో చేసిన ప్రయోగాలు దుష్పరిణామాలకు దారి తీయడంతో వాటిని సరిదిద్దాలని ఈ ప్రభుత్వానికి మొర పెట్టుకోగా, ఈ ప్రభుత్వం కూడా నూతన విద్యా విధానం పేరుతో పాఠశాలలను పునర్వ్యవస్థీకరించడం వల్ల పాఠశాల వ్యవస్థలో 9రకాలైన పాఠశాల ఆవిర్భవించాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, సహాధ్యక్షులు రెడ్డప్ప నాయుడు, రెహానా బేగం, కోశాధికారి ప్రసన్నకుమార్ తో పాటు, ఎస్ పి బాషా జిల్లా కార్యదర్శులు సిపి ప్రకాష్, కృష్ణమూర్తి, పంటపల్లి సురేష్, ఎం పార్థసారథి, ఏకాంబరం, సరిత, పి. సి బాబు, బివి రమణ, కె.శేఖర్, ఎంసీ నిర్మల, యువరాణి,రాష్ట్ర కౌన్సిలర్లు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## భవిష్యత్ తరాలకు న్యాయం చేసేలా పని చేస్తున్న ప్రభుత్వం

### గురుపూజోత్సవంలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం భవిష్యత్ తరాలకు న్యాయం చేయాలని తలంపుతో పనిచేస్తుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో జరిగిన పలమనేరు, గంగవరం మండల ఉపాధ్యాయుల గురుపూజోత్సవ కార్యక్రమానికి సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్దేశ్యకులని భావితరాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదేనన్నారు. అందుకే తెలుగుదేశం ప్రభుత్వం ఉపాధ్యాయులకు సముచిత స్థానం కల్పిస్తూ వస్తోందని టిడిపి హయాంలోనే అధిక శాతం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులను తీసుకొస్తూ విద్య ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. భవిష్యత్ తరాలకు మంచి విద్యను అందించే రాష్ట్ర అభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక భూమిక పోషించాలని ఆయన కోరారు. అదేవిధంగా స్థానికంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆయన వారికి భరోసా కల్పించారు. తదనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా రాణించిన వారిని సన్మానించి జ్ఞాపికతో పాటు ధృవపత్రాలను ఆయన అందజేశారు. చివరిగా త్వరలో పదవీ విరమణ చెందనున్న పలువురు ఉపాధ్యాయులను సైతం ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమాలలో గంగవరం, పలమనేరు ఎంఈఓలు లీలారాణి, వేణుగోపాల్ రెడ్డి, బాలసుందరం, శ్రీనివాసులతో పాటు సీనియర్ ఉపాధ్యాయులు తులసీనాదం నాయుడు,లక్ష్మీనారాయణ, సుదర్శన ఆచారి, బాలకృష్ణ, కుబేర్ నాయుడు, సాలెహ, భాస్కర్ యాదవ్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు రాజన్న, సోమశేఖర్ గౌడ్, నాగరాజు రెడ్డి, గణేష్, గిరిధర్ గోపాల్ తదితరులున్నారు.



## దసరాకు ఏపీఎన్జీవో ఉద్యోగులకు ఒక డీఏ ప్రకటించాలి

### ఏపీఎన్జీవో జిల్లా అడ్ హాక్ కమిటీ చైర్మన్ సురేష్ బాబు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఏపీఎన్జీవో ఉద్యోగులకు దసరాకు ఒక డిఏను ప్రకటించాలని ఏపీ ఎన్జీవో జిల్లా అడ్ హాక్ కమిటీ చైర్మన్ సురేష్ బాబు కోరారు. సోమవారం సత్యవేడు ఎన్జీవో భవనంలో జరిగిన సభ్యుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. సురేష్ బాబు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవోస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని ఆయన కోరారు. పిఆర్సి కమిషన్ను ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచిన ఏపీ ఎన్జీవో ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు.ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన కోరారు. తదనంతరం ఏపీ ఎన్జీవో సత్యవేడు తాలూకా నూతన కార్యవర్గం ఎన్నికపై చర్చించారు.వచ్చే నెలలో నూతన కార్యవర్గం ఏర్పాటు కానుంది.ఈ నేపథ్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభమయ్యాయి. ఈ సమావేశంలో ఏపీ ఎన్జీవో జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ రఘు, ట్రెజరర్ లలిత్ కుమార్, సభ్యులు శ్యాముల్, ఓం ప్రసాద్, ముత్యాలయ్య, నితిన్, వినోద్, కాంచన తదితరులు పాల్గొన్నారు.



## 69వ స్కూల్ గేమ్స్ ఘనంగా ప్రారంభం

### క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం : డిఎస్‌డిఓ శశిధర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్‌లో సోమవారం 69వ స్కూల్ గేమ్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో వాలీబాల్ అండర్ 14, 17 బాల బాలికలు, కబడ్డీ అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు క్రీడా పోటీలు ఎంపికలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పరంధామనాయుడు, జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి శశిధర్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఎంజీఎం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో బాగా రాణించాలని ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. డిఎస్‌డిఓ మాట్లాడుతూ ఎంచుకున్న క్రీడలు ప్రతిరోజు చక్కగా సాధన చేస్తూ ముందుకు వెళ్లాలని, క్రీడలు శారీరక మానసిక వికాసానికి దోహదం పడతాయని తెలిపారు. ప్రభుత్వం కిర్నాకరణకు స్పోర్ట్స్ కోటలో మూడు శాతం ఉద్యోగాలు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. మండలం పరిధిలోని 400 మంది విద్యార్థి విద్యార్థులు ప్రభుత్వ ప్రైవేటు జిల్లా పరిషత్ మున్సిపల్ ప్రైవేట్ పాఠశాలల నుండి క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కోఆర్డినేటర్ విద్యాలత తెలియజేశారు. మండల స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలలో అండర్ 14, 17 విభాగాల్లో బాలబాలి జట్లు ప్రకటించారు. ఎస్‌వియు క్యాంపస్ స్కూల్ వాలీబాల్ అండర్ 14 లో బాలికలు ప్రథమ విజేతగా నిలవగా ఎంజీఎం ద్వితీయ స్థానంలో నిలిచింది.

**అండర్ 14 బాలురు విభాగంలో...** మాలవ్యాజి మున్సిపల్ హై స్కూల్ ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానం ఎస్ వి క్యాంపస్ స్కూల్ నిలిచింది. అండర్ 17 వాలీబాల్ బాలికల విభాగంలో ఎస్ వి యు క్యాంపస్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో ఎస్ పి జే ఎన్ ఎం మున్సిపల్ హై స్కూల్ నిలిచింది.

**అండర్ 17 బాలుర విభాగంలో...** ప్రథమ స్థానంలోని నారాయణ ప్రైవేట్ విద్యాసంస్థ నిలచింది. ద్వితీయ స్థానంలో ఎస్ పి జేఎన్ మున్సిపల్ హై స్కూల్ నిలచింది. కబడ్డీలో అండర్ 14 బాలికల విభాగంలో ఎంజిఎం హై స్కూల్ కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానం గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ కైవసం చేసుకుంది. బాలురు అండర్ 14 కబడ్డీ పోటీలలో ఎస్ పి జె ఎన్ ఎమ్ మున్సిపల్ హై స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానం కొర్లగుంట లోని శ్రీవారు హైస్కూల్ సాధించింది. అలాగే అండర్ 17 కబడ్డీ పోటీల్లో బాలికలు ప్రథమ స్థానాన్ని ఎంజి హై స్కూల్ సాధించింది. ద్వితీయ స్థానాన్ని ఎస్ టి వి నగర్ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కైవసం చేసుకుంది. మండల స్థాయిలో జరిగిన పోటీలలో గెలుపొందిన విజేతలు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు విజయకుమారి, ఎం.హేమంత్ కుమార్, పి మునయ్య, ప్రసన్నలక్ష్మి, రాజనర్సింహ, సుధా, మణికంఠ, ఎంజీఎం హై స్కూల్ అధ్యాపకబృందం పాల్గొన్నారు.





# విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి: యూటీఎఫ్




**పలమనేరు మేజర్ న్యూస్** రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిన విద్యారంగ సమస్యలు ఆర్థిక సమస్యలు అలాగే అపరిష్కృతంగా ఉండడం సరికాదని వీటి పరిష్కారానికి తక్షణమే ప్రభుత్వం చొరవ చూపాలని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమోజు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలమనేరులో యుటిఎఫ్ రణభేరి ప్రచార జాత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రణభేరి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ....”ప్రభుత్వ ఉపాధ్యాయులకు యాప్ ల భారాన్ని తగ్గించి బోధనేతర పనుల నుండి విముక్తి కలిగించాలని పాఠశాలలో ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులు పనిచేసే వాతావరణం కల్పించాలని” డిమాండ్ చేశారు. అనంతరం యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ ఎస్ నాయుడు, జి వి రమణలు మాట్లాడుతూ.... “కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 ను తక్షణమే అమలు చేయాలని సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని విద్యా శక్తి కార్యక్రమాన్ని స్వచ్ఛందమంటూనే ఉపాధ్యాయులపై బలవంతంగా రుద్దడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని” తెలియజేశారు. యుటిఎఫ్ చిత్తూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్ నాయుడు మణిగండన్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులపై నేతల మాటల్లో కనిపించే అభిమానం చేతల్లో కనిపించడం లేదని, 12వ పి.ఆర్.సి కమిషనర్ రాజీనామా చేసి 15 నెలల గడిచినా మరొకరిని నియమించకపోవడం సరికాదన్నారు. ఈ 15 నెలల కాలంలో కనీసం ఒక్క డి.ఏ. కూడా ఇవ్వకపోగా వేలాది కోట్లుగా పేరుకుపోయిన బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రెడ్డప్ప నాయుడు, రెహానా బేగం, ఏకాంబరం, పార్థసారథి ఎస్పీ బాషా, డివిజన్ నాయకులు ప్రకాష్, కృష్ణమూర్తి, ప్రసన్నకుమార్, బాబు, శశి కుమార్, సాలేహ, భాస్కరయ్య, ఆరిఫ్, ఎం.వి రమణ, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన సౌకర్యాలతో 108 ప్రారంభించిన ఎమ్మెల్యే

## ప్రాణ నష్టం జరగకూడదనిదే ప్రభుత్వ ఉద్దేశ్యం.. ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం.. ఎమ్మెల్యే అమర్



**పలమనేరు మేజర్ న్యూస్** క్షతగాత్రులు రోగుల ప్రాణాలను కాపాడడమే ధ్యేయంగా ప్రభుత్వం మంజూరు చేసిన అధునాతన సౌకర్యాలతో కూడిన 108 అంబులెన్స్ ను పలమనేరు శాసనసభ్యుల అమరనాథ్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వం, భవ్య హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబులెన్స్ వాహనానికి పూజలు నిర్వహించి జెండా ఊపి ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... పలమనేరు నియోజకవర్గం జాతీయ రహదారికి ఆనుకుని ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయని గుర్తించి రూ. 37 లక్షలతో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాకు రెండు అధునాతన అంబులెన్సును మంజూరు చేశారన్నారు. ఇందులో అత్యవసర పరికరాలన్నీ కలిగి ఉండడం చేత ప్రాణాపాయం నుంచి క్షతగాత్రులను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా పలమనేరు ఏరియా ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రిలోని పలు వార్డులను ఆయన పరిశీలించి అక్కడ అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి నుంచి పలు కేసులు జిల్లా కేంద్రానికి రెఫర్ అవుతున్నట్లు గుర్తించిన ఆయన ఇకపై అలా జరగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూపరింటెండెంట్ మమతా రాణిని ఆదేశించారు. ఏదైనా సమస్యలుంటే వాటి పరిష్కారానికి తమ కృషి చేస్తామని కాబట్టి రోగులకు ఎటువంటి ఇకపై ఇబ్బందులు తలెత్తకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు,సుధాకర్, వైద్యులు సుబ్రహ్మణ్యం, భవ్య హెల్త్ సర్వీసెస్ నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్.వి. బాలాజీ, ఆలకుప్పం రాజన్న, ఆర్ బి సి కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడ్, చాంద్ బాషా, మదన్,శ్రీధర్ బి.ఆర్.సి కుమార్, శ్రీనివాసులు, చిన్ని, లోకేష్ ఆచారి, భాస్కర్ యాదవ్, నదీమ్, గంటా వూరు వెంకటరమణ, ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ రక్షణపై విద్యార్థులకు శిక్షణ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ మహిళా అధ్యయన కేంద్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే రాణి ఆధ్వర్యంలో స్వీయ రక్షణ పద్ధతులపై విద్యార్థులకు సోమవారం టిటిడి బదిరల పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మీ కౌమార దశలో ఉన్న బాలికలకు అందులోను వికలాంగులపై రెండింతల వివక్షత అణిచివేత గురి అవుతున్నారని చెప్పారు. అందువల్ల విద్యార్థులకు స్వీయ రక్షణపై శిక్షణఎంతో ఆవశ్యకత ఉందని తెలియజేశారు. నేటి ప్రస్తుత సమాజంలో స్త్రీలపై జరుగుతున్న రేప్, మర్డర్, కిడ్నాప్స్, ఉమెన్ ట్రాఫికింగ్, ప్రేమ పేరుతో మోసాలు ఇటువంటి అకృత్యాలను ప్రతిఘటించడానికి ఈ స్వీయ రక్షణ నైపుణ్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ఈ స్వీయ రక్షణ శిక్షణ ద్వారా వారిని వారు రక్షించుకోగలుగుతారని, అంతేకాకుండా అవగాహన, అప్రమత్తత, ఆత్మవిశ్వాసము కలిగి ఉంటారని భయాన్ని పోగొట్టుకొని వారిలో ధైర్యాన్ని నింపుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడిగా వ్యవహరిస్తున్నా రత్నాకర్ మాట్లాడుతూ ఆడపిల్లలు స్వీయ రక్షణకే కాకుండా భవిష్యత్తులో వారు ఉద్యోగంలో రిజర్వేషన్ పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బధిర విద్యార్థినులకు 85 మంది, ఉమెన్స్ స్టడీ సెంటర్ ప్రాజెక్ట్ అసిస్టెంట్స్ ప్రీతి, టీటీడీ అధ్యాపకురాలు జ్యోతి పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో కరపత్రాలు పంపిణీ



**పలమనేరు మేజర్ న్యూస్** రూరల్ మండలంలోని ఎం. కోటూరు ఎస్సీ కాలనీ,బయ్యప్ప గారి పల్లె పంచాయతీ పరిధిలోని ప్రజలకు రూరల్ మండల వైసిపి కన్వీనర్ బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్సీ కాలనీలోని ప్రాంత ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జమ్మ, ఈరయ్య, ఎంపీటీసీ రమేష్, గోవింద నాయుడు, సతీష్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రూ.40 లక్షల విలువ గల బంగారు నగలు స్వాధీనం..

## పలమనేరు పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకొని దొంగను పట్టుకున్న పోలీసులు





**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు పోలీసులు దొంగతనానికి సంబంధించిన కేసును ఛాలెంజ్ గా తీసుకొని దొంగను పట్టుకోవడం జరిగిందని డి.ఎస్.పి ప్రభాకర్ తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా... చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు పలమనేరు డి.ఎస్.పి ప్రభాకర్ విలేకరులకు తెలపడం జరిగింది. పలమనే రు పట్టణంలోని రాధా బంగ్లాలో నివాసం ఉంటున్న టిడిపి నాయకుడు రామ్మూర్తి నాయుడు నివాసంలో గత నెల 31వ తేదీ రాత్రి ఇంటిలో దొంగతనం జరగా దానిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూర్పుగోదావరి జిల్లా పెద్దపూడి మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన సత్యనారాయణ కుమారుడు అడపాల వెంకట శివ అనే అతను 40 లక్షల 36 వేలు విలువచేసే బంగారు ఆభరణాలను దొంగలించుకొని పోవడం జరిగిందన్నారు. ఆ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పలమనేరు పోలీసు లు పలమనేరు అర్బన్ సిఐ మురళి మోహన్, జిల్లా క్రైమ్ సీఐ ఉమామహేశ్వరరావు, ఏఎస్ఐ దేవరాజు రెడ్డి, సబ్ డివిజన్ క్రైమ్ పార్టీ ఏఎస్ఐ శ్రీనివాసులు వీరు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నిందితుడిని గుర్తించి సోమవారం పలమనేర్ టౌన్ లోని మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు చిత్తూరు బెంగళూరు హైవే ప్రక్కన ఆంజనేయస్వామి గుడి వద్ద ముద్దాయి అడపాల వెంకట శివ ను పట్టుకొని అతని వద్ద ఉన్న 40 లక్షల 36 విలువ గల 543 గ్రాములు బంగారాభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో 336 గ్రాముల వెండి స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడిని అరెస్ట్ చేసే రిమాండ్ నిమిత్తం చిత్తూరు కోర్టుకు తరలించడం జరిగిందన్నారు. ఈ దొంగను పట్టుకున్న పోలీసులను ప్రత్యేకంగా చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి వారిని అభినందించారు. పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లోకేష్ రెడ్డి,ఏఎస్ఐ లు దేవరాజు రెడ్డి, శ్రీనివాసులు, పలణి, పార్థసారథి, శంకర్ నాయక్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సన్మానించిన డీఎస్సీ విజేతలు



**పలమనేరు మేజర్ న్యూస్** ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ 2025 నందు విజయం సాధించిన పలువురు అభ్యర్థులు సోమవారం శాసన సభ్యులు అమర్నాథ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. స్కూల్ అసిస్టెంట్ బయాలాజికల్ సైన్స్ లో ఎంపికైన పలమనేరు పరిసర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ఆయన్ను కలసి సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా 50 మంది అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్ బయాలాజికల్ సైన్స్ కు ఎంపిక కాగా అందులో పలమనేరుకు చెందిన 8 మంది ఉండడం విశేషం. దాంతో వారందరు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేస్తూ స్థానిక ఎమ్మెల్యేను కలవడం జరిగినది. ఈ సందర్భంగా వారందిరిని ఎమ్మెల్యే అభినందించారు. ఎమ్మెల్యేను కలసి సన్మానించిన వారిలో మోహనలక్ష్మి, లత, ఉష, పునీత, ఆశ, రంగనాథ్ యాదవ్, మస్తాన్, భువనేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.